


# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number TELTEL/2023/85680



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న మన దునియా మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాలు, మండలాలు మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేయుటకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం... 9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 268 | మే 26 మంగళవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# మోపాల్ పీఎస్‌లో 'స్క్రిప్టెడ్ కేసులా'?

## బసవరాజుపై 14 మంది ఫిర్యాదుల వెనుక అసలు సూత్రధారులెవరు?

- ఒకే రోజు 14 పంచాయతీ సెక్రటరీల ఫిర్యాదులు.. ఇది యాదృచ్ఛికమా? లేక పక్కా ప్లానా?
- బసవరాజు ఫిర్యాదుపై కేసు ఎందుకు లేదు?.. బసవరాజుపై మాత్రం అక్రమ కేసుల వరద ఎందుకు?
- ఉదయం 7 గంటలకు స్టేషన్‌కు.. రాత్రి 9:30కి జైలుకు.. ఆ 14 గంటల లాకప్‌లో ఏం జరిగింది?
- "డబ్బున్నోడిదే రాజ్యమా?.. అధికార పార్టీ వైపు ఖాకీల మొగ్గుచూపా?" అంటూ మండిపడుతున్న మోపాల్ ప్రజలు

చట్టం అందరికీ సమానమా ? లేక ఎవరికోసం?




**నిజామాబాద్ ప్రతినిధి మే 25 -- మన దునియా**

మోపాల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన జర్నలిస్ట్ బసవరాజు కేసు ఇప్పుడు కొత్త అనుమానాలకు తెరలేపుతోంది. ఒకే రోజు 14 మంది పంచాయతీ సెక్రటరీలు వరుసగా కంప్లైంట్లు ఇవ్వడం వెనుక అసలు కథ ఏమిటి? నిజంగా బసవరాజు ఒక్క రోజులోనే 14 మందిని బెదిరించాడా? లేక ఇది ముందే రచించిన "స్క్రిప్టెడ్ ఆపరేషన్"నా? అనే ప్రశ్నలు ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.స్థానిక వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. ఈ వ్యవహారం వెనుక అధికార పార్టీకి చెందిన ప్రభావశీలుల హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా సర్పంచ్ జలంధర్ రెడ్డి పేరు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తోంది. బసవరాజు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు ఎందుకు నమోదు కాలేదు బసవరాజును తిట్టినట్లు సర్పంచ్ జలంధర్ రెడ్డి ఆడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది న్యాయదేవతకు కనిపించడం లేదా మానవ హక్కుల ఉల్లంఘన చేసి నిన్ను చంపేస్తాను అని బెదిరించి కట్టుకథ అల్లి జైలుకి బసవరాజుని పంపించాడు. సర్పంచ్ ఏమో ఏసీ గదిలో ఉంటాడా నిజాలు రాసిన రిపోర్టర్లపై కట్టుకథలు అల్లి జైల్లో వేయిస్తారా అనే వాస్తవాలు వెలుగులోనికి వస్తున్నాయి ఒక రిపోర్టర్ కి ఇలా జరుగుతే మరి సామాన్యమైన పౌరుడు ఎలా పోలీస్ స్టేషన్ కు వస్తాడు ఇక్కడ ఎన్ని అక్రమాలు జరుగుతున్నాయి. సామాన్యుడికి ఒక న్యాయము అధికార పార్టీలో ఉన్న ఒకడికి ఒక న్యాయమా

(మిగతా 2వ పేజీలో..)

## దేశ ఆర్థిక వ్యవస్థ పై నిరాశావాదుల ప్రచారం నమ్మొద్దు: ఆర్థిక మంత్రి నిర్మలమ్మ!

**మన దునియా హైదరాబాద్:మే 25**

దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లలో అధిక శాతం బయట నుంచే ఉన్నా యని,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామ న్, వెల్లడించారు. బంగారం, ఇంధనం, దిగుమతి కోసం విదేశీ మారకద్రవ్య అవసరా ల వంటివే ఉన్నట్లు తెలిపారు. దేశ ఆర్థిక పరిస్థితిపై నిరాశా వాదలు తప్పుడు ప్రచారం చేయడానికి కొందరు ప్రయత్ని స్తున్నారని విమర్శిం చారు. ప్రస్తుతం అంతర్జాతీ యంగా తీవ్రమైన బాహ్య సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, భారతదేశ ఆర్థిక పునాదులు అత్యంత సానుకూలంగా, పటిష్టంగా ఉన్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. సోమవారం 37వ ఎస్ ఐ డి బి ఐ ఫౌండేషన్ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలమ్మ, పాల్గొని మాట్లాడారు. పశ్చిమాసియా,సంక్షోభం రేపిన అనిశ్చితి వల్ల వ్యాపారాల ప్రభావం ప్రజలపై పడుతున్న ప్రభావాన్ని



(మిగతా 2వ పేజీలో..)

## తెలంగాణలో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం.. కూలిన భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు

- హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షం
- ఘట్‌కేసర్‌లో వడగళ్ళ వర్షం
- మార్కెట్ యార్డులు, ధాన్యం సేకరణ కేంద్రాల్లో తడిచిన ధాన్యం

హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో పెద్ద

(మిగతా 2వ పేజీలో..)



## కూకట్‌పల్లి బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్.. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

- ఎస్ఐఆర్ పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చిన కేటీఆర్
- డూప్లికేట్ ఇట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే నగరంలో 24 గంటల పాటు తాగునీరు ఇస్తామని హామీ

కూకట్‌పల్లి నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ జనరల్ బాడీ



సమావేశంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు

(మిగతా 2వ పేజీలో..)

## బాలిక హత్య కేసులో వివాదాస్పద వైఖరి.. ముగ్గురు ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేసిన సీఎం విజయ్!

కోయంబత్తూరు చిన్నారి హత్య కేసు బ్రీఫింగ్‌కు ముందు నవ్వుతూ కనిపించిన అధికారులపై కఠిన చర్య.. బాధ్యతారాహిత్యానికి తావులేదన్న సీఎం విజయ్

**మన దునియా,తమిళనాడు, కోయంబత్తూరు:మే 25**

తమిళనాడులోని కోయంబత్తూరు జిల్లాలో 10 ఏళ్ల బాలికపై జరిగిన దారుణ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. బాలికను అపహరించి హత్య చేసిన ఘటనపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతుండగా, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించినట్లు సమాచారం. కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పోలీసులు వేగంగా దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.అయితే కేసు

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## దేశ ఆర్థిక వ్యవస్థ పై నిరాశావాదుల ప్రచారం నమ్మొద్దు: ఆర్థిక మంత్రి నిర్మలమ్మ!

(మొదటి పేజీ తరువాయి)

సుదీర్ఘంగా విశ్లేషించా రు. ఇలాంటి క్లిష్టమైన సమయంలో పౌరుల ను రక్షించడం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఎం ఎస్ ఎం ఈ లు పూర్తి మద్ద తు ఇవ్వడం, సరఫరా గొలుసులను కాపాడ టమే ప్రభుత్వ ప్రధాన విధానమని ఆమె పునరుద్ఘాటించారు. దేశాన్ని వేధిస్తున్న మూడు ప్రధాన ఒత్తిడి పాయింట్లు 3 'ఖీ'ం, అంతర్జాతీయ ముడి చమురు ధరలు గత 80-90 రోజులుగా తీవ్రమైన హెచ్చుతగ్గు లకు లోనవుతున్నా యని, ఈ కారణంగానే విదేశీ మారక ద్రవ్యా న్ని ఆదా చేయాలంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, దేశ ప్రజలకు పిలుపునిచ్చారని మంత్రి వివరించారు. భారత్‌కు ప్రస్తుతం మూడు బాహ్య సవాళ్లు ప్రధాన ఒత్తిడి పాయింట్లుగా మారాయని ఆమె పేర్కొన్నారు

## బాలిక హత్య కేసులో వివాదాస్పద వైఖరి.. ముగ్గురు ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేసిన సీఎం విజయ్!

(మొదటి పేజీ తరువాయి)

పురోగతిని మీడియాకు వివరించేందుకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముందు ఓ మహిళా ఐజీతో పాటు ఇద్దరు ఐపీఎస్ అధికారులు నవ్వుతూ, సరదాగా మాట్లాడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడం వివాదానికి దారితీసింది. చిన్నారి హత్య వంటి సున్నితమైన ఘటనలో బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న అధికారులు ఈ విధంగా వ్యవహరించడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఒక కుటుంబం విషాదంలో ఉండగా అధికారులు నిర్లక్ష్యంగా కనిపించడం బాధాకరం" అంటూ నెటిజన్లు తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాల్సిందని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ వ్యవహారం ముఖ్యమంత్రి విజయ్ దృష్టికి చేరడంతో ఆయన వెంటనే స్పందించినట్లు సమాచారం. ప్రజల పట్ల జవాబుదారీతనం, బాధితుల పట్ల సానుభూతి ప్రతి పోలీసు అధికారికి తప్పనిసరి అని స్పష్టం చేస్తూ, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా సీఎం విజయ్, "ప్రజల బాధను అర్థం చేసుకోలేని వారు ప్రజాసేవలో కొనసాగడానికి అర్హులు కారు. సున్నితమైన కేసుల్లో అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలి" అని వ్యాఖ్యానించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయానికి పలు వర్గాల నుంచి మద్దతు వ్యక్తమవుతోంది. నేరాలపై మాత్రమే కాదు, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపైనా చర్యలు తీసుకోవాలనే సందేశాన్ని ప్రభుత్వం స్పష్టంగా ఇచ్చిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.


## కూకట్‌పల్లి బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్.. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

(మొదటి పేజీ తరువాయి)

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలు నమోదు చేయిస్తున్న దొంగ, డూప్లికేట్ ఓట్ల పట్ల బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, ఏ ఒక్క ఓటరును కోల్పోకుండా క్షేత్రస్థాయిలో పక్కాగా పనిచేయాలని కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే హైదరాబాద్ నగరంలో ప్రతి ఇంటికీ 24 గంటల పాటు నిరంతరం తాగునీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో తెలంగాణకు 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని, అదే రీతిలో నగరానికి నిరంతర మంచి నీరు అందించేది కూడా కేసీఆరేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మార్కు పరిపాలనపై పూర్తి అవగాహన ఉండబట్టే, నగర ప్రజలు గత ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా ఇవ్వలేదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లు, ఆసుపత్రులు, ప్రభుత్వ భవనాలను ఇప్పుడు కాంగ్రెస్ నేతలు ఓపెన్ చేస్తూ.. తామే కట్టామంటూ అబద్ధాలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో తాము కేవలం అభివృద్ధిపైనే దృష్టి పెట్టామని, అయితే ఈసారి అధికారంలోకి వచ్చాక పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి తగిన ప్రాధాన్యత, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## తెలంగాణలో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం.. కూలిన భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు

(మొదటి పేజీ తరువాయి)



ఎత్తున ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. రాజధాని నగరంలోని వనస్థలిపురం, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట తదితర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. జనగామ జిల్లా నర్మెట్ట మండలంలో భారీగా వచ్చిన ఈదురుగాలులకు ఇళ్లపై రేకులు ఎగిరిపోయాయి. భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఘట్‌కేసర్‌లో వడగళ్ల వర్షం కురిసింది. మెదక్, సూర్యాపేట జిల్లాల్లోనూ వర్షం కురవడంతో ఎండల తీవ్రతకు ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. మెదక్ పట్టణంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. మెదక్ సహా పలు ప్రాంతాల్లో మార్కెట్ యార్డులు, ధాన్యం సేకరణ కేంద్రాల్లో బస్తాలు తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# మోపాల్ పీఎస్‌లో 'స్క్రిప్టెడ్ కేసులా'? బసవరాజుపై 14 మంది ఫిర్యాదుల వెనుక అసలు సూత్రధారులెవరు?

(మొదటి పేజీ తరువాయి)

**సర్పంచ్ ఫిర్యాదు ఎక్కడ?.. కేసు ఎందుకు లేదు?**

స్థానికంగా వినిపిస్తున్న కథనాల ప్రకారం.. బసవరాజు తనపై అసభ్యంగా మాట్లాడాడంటూ సర్పంచ్ జలంధర్ రెడ్డి ఆరోపణలు చేసినట్లు సమాచారం. అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఆ అంశంపై అధికారికంగా కేసు నమోదు కాలేదని ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో బసవరాజుపై వరుసగా పలు ఫిర్యాదులు నమోదవడం ఇప్పుడు మరింత అనుమానాలకు తావిస్తోంది. "సర్పంచ్ ఫిర్యాదుపై కేసు లేదు.. కానీ జర్నలిస్టుపై మాత్రం 14 కంప్లైంట్లు ఎలా వచ్చాయి?" అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**బయటపడే భయంతోనే కేసుల వరదా?**

బసవరాజు కొన్ని అక్రమాలపై కథనాలు సిద్ధం చేస్తున్నాడని, అవి బయటకు వస్తాయనే భయంతోనే అతనిపై ఒత్తిడి తీసుకొచ్చారని స్థానికంగా చర్చ జరుగుతోంది. "ఎక్కడ తమ అక్రమాలు బయటపడతాయోనన్న భయంతోనే కట్టుకథలు అల్లారా?" అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాసంఘాలు, జర్నలిస్టు వర్గాలు ఈ వ్యవహారంపై పారదర్శక విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాయి.

**ఉదయం 7 గంటలకు తీసుకెళ్లి.. రాత్రి 9:30కి జైలుకు!**

సమాచారం ప్రకారం.. శుక్రవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో బసవరాజును పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. అనంతరం రాత్రి 9:30 గంటల సమయంలో జైలుకు తరలించినట్లు సమాచారం. ఈ మధ్యలో గడిచిన 14 గంటల వ్యవధిలో తనపై తీవ్ర చిత్రహింసలు జరిగాయని బసవరాజు మూలాఖత్‌లో వెల్లడించినట్లు ప్రచారం జరుగుతోంది. "థర్డ్ డిగ్రీ ప్రయోగించారు.. మానసికంగా, శారీరకంగా వేధించారు" అంటూ అతడు వెల్లడించినట్లు సమాచారం.

**ఖాకీలు అధికార పార్టీ వైపు మొగ్గుచూపుతున్నారా?**

ఈ కేసులో పోలీసుల వ్యవహారశైలిపై కూడా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "పై నుంచి ప్రెషర్ రావడంతోనే పోలీసులు కేసులు నమోదు చేశారా?" అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. "డబ్బున్నోడిదే రాజ్యం.. అధికారంలో ఉన్నోడిదే న్యాయమా?" అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు చట్టం ప్రకారం వ్యవహరించాలే గానీ రాజకీయ ఒత్తిడులకు లోబడకూడదని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**సీసీటీవీ ఫుటేజ్ విడుదల చేయాలన్న డిమాండ్**

బసవరాజు ఆరోపణల నేపథ్యంలో మోపాల్ పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌ను వెంటనే విడుదల చేయాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. "స్టేషన్‌లో ఎలాంటి అక్రమాలు జరగకపోతే.. 14 గంటల ఫుటేజ్ బయట పెట్టడానికి భయమెందుకు?" అంటూ ప్రశ్నల వర్షం కురుస్తోంది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన వామపక్షాలు

### సీఎంతో సీపీఎం, సీపీఐ బృందాలు వేర్వేరుగా భేటీ

### రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తున్నామన్న సీఎం

### ధాన్యం కొనుగోలు, మూసీ ప్రక్షాళన, విద్యారంగంపై వారి మధ్య చర్చ



సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న కార్మికుల కనీస వేతనాల పెంపు నిర్ణయం తీసుకోవడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వామపక్షాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు. సచివాలయంలో సీపీఎం, సీపీఐ బృందాలు వేర్వేరుగా సీఎంతో సమావేశమయ్యాయి. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో ఆయా పార్టీల నేతలు ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలు పెంచడం తప్ప కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజా తాము కొనుగోలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు, మూసీ ప్రక్షాళన, విద్యారంగ అంశాలపైనా వారి మధ్య చర్చ జరిగింది.

ధాన్యం కొనుగోళ్లు, ఇందిరమ్మ ఇళ్లపై ముఖ్యమంత్రి

ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల కారణంగా హమాలీలు వారి స్వస్థలాలకు వెళ్లారని, దీంతో కొరత ఏర్పడిందని తెలిపారు. ఎండల తీవ్రత కారణంగా మధ్యాహ్నం సమయంలో పని జరగడంలేదని చెప్పారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి, మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. మూసీ నిర్వాసితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి అన్నారు. స్థానికంగానే నివాసాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో ఆయా పార్టీలు రాజకీయం చేయకూడదని కోరారు. మూసీ పునరుజ్జీవం చేసి అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. మూసీ కాలుష్యం నల్గొండ జిల్లా ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిందని అన్నారు. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తామని ముఖ్యమంత్రి అన్నారు. విద్యారంగంలో చేపడుతున్న కార్యక్రమాలను వారికి ముఖ్యమంత్రి వివరించారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలపై స్పందించిన మల్లికార్జున ఖర్గే

అంతర్జాతీయంగా చమురు ధరలు పెరుగుతుండటంతో ప్రభుత్వరంగ చమురు సంస్థలు ఆ భారాన్ని వినియోగదారులకు బదలాయిస్తున్నాయి. ఈరోజు మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. దీంతో లీటర్ పెట్రోల్‌పై రూ.2.84, డీజిల్‌పై రూ.2.86 చొప్పున పెరిగింది. పెట్రోల్, డీజిల్ ధరలు గత రెండు వారాల్లో పలుమార్లు పెరిగాయి. దీంతో ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.102.12, లీటర్ డీజిల్ రూ.95.25గా, హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.115.58, డీజిల్ ధర రూ.103.74గా ఉంది. పెట్రోల్, డీజిల్ పెరుగుదలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఇంధన ధరల భారం రోజురోజుకూ పెరుగుతోందని అన్నారు. రోజువారీ దోపిడీ వల్ల ఎవరు బాగుపడుతున్నారని ప్రశ్నించారు. సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లుతోందని విమర్శించారు. రెండు వారాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగుసార్లు పెరిగాయని మండిపడ్డారు. 2014లో లీటర్ పెట్రోల్ రూ.71.41గా ఉంటే ఇప్పుడు రూ.102.12కు చేరుకుందని గుర్తు చేశారు. రోజువారీ ఇంధన దోపిడీ ఇంకా ముగిసిపోలేదని హెచ్చరించారు. గత పన్నెండేళ్లలో మోదీ ప్రభుత్వం ఇంధనంపై రూ.43 లక్షల కోట్లు దోచుకుందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగోసారి పెరగడంతో ఈరోజు హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐవోసీ షేర్లు పెరిగినట్లు చెప్పారు. ప్రజల అవసరాల కంటే లాభానికే ప్రాధాన్యం ఇవ్వడం బీజేపీ నైజమని విమర్శించారు. ఇంధన ధరల పేరుతో రైతుల నుంచి ఎంఎస్ఎంఈల వరకు, సమాజంలోని ప్రతి వర్గం బీజేపీ దోపిడీ భారాన్ని మోస్తోందని అన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# సులువ భూమయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన భూక్యా జాన్సన్ నాయక్






**ఖానాపూర్ ఆర్సి మన దునియా మే; 25.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్ తండ్రి సులువ భూమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ జన్నారం మండల కేంద్రంలోని వారి నివాసానికి వెళ్లి భూమయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనార్ధన్ ని మరియు కుటుంబ సభ్యులను పరామర్శించిన జాన్సన్ నాయక్ , భూమయ్య మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. భూమయ్య గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని భూమయ్య కి నివాళులర్పించారు.

# ముడుపులిస్తే సహకరిస్తామంటున్న అధికారులు





**అధికారుల అండతోనే అక్రమ బోర్ల తవ్వకాలు**

**సమాచారం ఇస్తే, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న అధికారులు**

**చర్యలు తీసుకుపోవడంతో రెచ్చిపోతున్న అవినీతి అధికారులు**

**అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**

**మన దునియాకుక్కునూరు:మే25**

మండలంలోనిబంజర గూడెం, తొండిపాక, ఇబ్రహీంపేట, మిట్టగూడెం, గణపవరం, గుంపెనపల్లి, బోనగిరి, అల్లిగూడెం, పెదరాయిగూడెం, వెంకటాపురం, వేలేరు గ్రామాల్లో జామాయిల్, జామ క్లోన్ నర్సరీల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. కొందరు వ్యక్తులు అటవీ, ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని నర్సరీలను ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో నర్సరీ ఆవరణలో రెండు నుంచి మూడు బోర్లను అనుమతులు లేకుండానే తవ్వుతున్నారు. సమాచారం ప్రకారం పైన పేర్కొన్న గ్రామాల పరిధిలో సుమారు 10 వేలకు పైగా అక్రమ బోర్లు వెలిశాయి. పొరుగు రాష్ట్రమైన తెలంగాణకు చెందిన రిగ్గు యంత్రాలతో పగలు రాత్రిని తేడా లేకుండా ఈ తవ్వకాలు జరుగుతు న్నట్లు తెలుస్తోంది. జామాయిల్, జామ క్లోన్ నర్సరీలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా బోర్లు తవ్వకాలు జరుగుతున్నప్పటికీ అధికారులు ముడుపులు తీసుకొని సహకరిస్తూ ఉండడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకప్పుడు పంట పొలాకు పరిమితమైన బోర్లు ఇప్పుడు అధికారుల అండతో నర్సరీల్లో విచ్చలవిడిగా బోర్ల తవ్వకాలు ఎక్కువ అవుతున్నాయి. బోర్లను తవ్వాలంటే సంబంధిత మండలాల తహసీల్దార్ల వద్ద అనుమతి తీసుకోవాల్సి ఉన్నప్పటికి నిబంధనలను ఎవరు పాటించకపోవడం ఒకింతైతే అధికారులు క్షేత్రస్థాయిలో అమలు చేయకపోవడం మరోఎత్తు. నర్సరీల్లో అక్రమ బోర్ల తవ్వకాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు ఇండ్లలో నీటి అవసరాల కోసం బోరు వేస్తుంటే అడ్డుకుంటున్నారని, ఇంటి యజమాని అధికారులకు ముడుపులు చెల్లిస్తే మాత్రం బోరు వేసుకోవడానికి అనుమతులు ఇస్తున్నారని పలువురు బాహాటంగానే చెబుతున్నారు. పెదరాయి గూడెం గ్రామానికి చెందిన వ్యక్తి మే 22న ఇంటి వద్ద బోరు వేయిస్తుండగా పెదరాయి గూడెం వీఆర్వో స్థానిక వీఆర్ఏ ని పంపి అనుమతులు లేకుండా బోరు తవ్వకాలు జరుపుతున్నారని, బోరు తవ్వకాలను ఆపించి , రిగ్గును సీజ్ చేస్తామన్నారని వచ్చిన వీఆర్ఏ తెలపడంతోస్థానిక వీఆర్ఏ వీఆర్వో కు ఫోన్ చేసి స్థానికులతో మాట్లాడించగా ఇండ్లలో బోర్ వేస్తుంటే ఆపి రిగ్గును సీజ్ చేస్తామని అంటున్నారు సరే, నర్సరీల్లో నర్సరీలలో అనుమతులు లేకుండా నిత్యం పగలు రాత్రిని తేడా లేకుండా విచ్చలవిడిగా బోరుబావుల తవ్వకాలు జరుపుతున్న పట్టించుకోని రెవిన్యూ అధికారులు నీటి అవసరాల కోసం ఇండ్లలో బోర్లు వేస్తుంటే మాత్రం అనుమతులు తీసుకోకుండా బోర్లతో తవ్వకాలు జరుపుతున్నారని, వాటిని నిలుపుదల చేయాలని చెబుతున్న అధికారులు నర్సరీలో అక్రమంగా వేస్తున్న బోర్ల నిలుపుదల చేసి రిగ్గులను ఎందుకు సీజ్ చేయడం లేదు అని అడగ్గా వీఆర్వో మాట్లాడుతూ ఈమధ్య కాలంలో మిట్ట గూడెం గ్రామంలో బోర్ వేస్తుండగా సమాచారం రావడంతో రెవిన్యూ సిబ్బంది వెళ్లి రిగ్గును సీజ్ చేసి ఐదు వేలు ఫైన్ వేసి, నాలగు రోజులు తొండిపాక సచివాలయంలో ఉంచామని స్థానిక నాయకులు పదిహేను వేలు ఇవ్వగా అధికారులు వదిలారని, అలా మీరేమన్నా చేయగలిగితే వదిలేసి వెళ్తామని తెలపడంతో ఐదు వేలు ఇస్తామని స్థానికులు తెలపగా అందుకు సరే అని వీఆర్వో చెప్పడంతో ఐదు వేల రూపాయల తమకు ఫోన్ పే చేయాలని అడగ్గా వీఆర్ఏకి చేయండి అని చెప్పడంతో మే 22న 8.10 నిమిషాల సమయంలో స్థానిక వీఆర్ఏకి ఐదు వేల రూపాయలు ఫోన్ పే చేశామని బాధితులు తెలిపారు. రెవెన్యూ అధికారులు మాత్రం వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నారే తప్ప అమలు చేయడం లేదని ముడుపు ఇస్తే అధికారులే బోర్లు వేయడానికి సహకరిస్తున్నారని పలువురు బాహాటంగానే చెబుతున్నారు. విచ్చలవిడిగా బోరు బావులు తవ్వడంతో ఇప్పటికే కొన్ని చోట్ల చేసిన బోర్లు ఫెయిల్ అవుతున్నాయని, భూగర్భ జలాలు అడుగంటిపోతే భవిష్యత్తు తరాలకు నీటి ఎద్దడి ఏర్పడుతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ బోర్లు వేయడానికి ముడుపులు తీసుకోని సహకరిస్తున్న అవినీతి అధికారులపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**స్పందించని అధికారులు**

భూగర్భ జలాలు అడుగంటిపోతే భవిష్యత్తులో సాగు, తాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, అనుమతులు లేని బోర్లను తక్షణమే తొలగించాలని మరియు ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కుక్కునూరు వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## మహిళా సంఘాలకు సౌర విద్యుత్ ప్లాంట్లు!

**మన దునియా,వికారాబాద్:మే 25**

తెలంగాణలో మహిళా స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భారీ ప్రాజెక్టులను ప్రతిష్టాత్మ కంగా చేపట్టింది. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా,రాజకీ యంగా,సాధికారతను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈరోజు నుంచి ఈ నెల 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా వారోత్సవాలు నిర్వహిస్తుంది, ప్రజా పాలన -ప్రగతి ప్రణాళి కలో భాగంగా గ్రామీణ మహిళల స్వయం సహాక సంఘాల సభ్యులను భాగస్వామ్యులను చేస్తూ.. సోమవారం వికారాబాద్, మధిర ప్రాంతాల్లోని మహిళా సమైక్య సభ్యులకు మంజూరైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ప్రభుత్వం ప్రారంభిం చింది, మొత్తం 1,000 మెగావాట్ల సోలార్ ప్లాంట్ మహిళా సంఘాలకు కేటాయిం చగా,తొలి దశలో 6 మెగావాట్ల ప్లాంట్లలో విద్యుత్తు ఉత్పత్తి ప్రారంభం కానుంది. మహిళా సంఘాల సభ్యులే ఈ ప్లాంట్లను నిర్వహిస్తూ విద్యుత్ ను విక్రయించడం ద్వారా స్థిరమైన ఆదా యం పొందనున్నారు.



## జర్నలిస్టులకు అండగా ఉండేది టి యు డబ్ల్యూ జే ఐజేయు మాత్రమే

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడే దమ్మున్న సంఘం టి యు డబ్ల్యూ జే ఐజేయు**

**టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు**

**సూర్యాపేట**



జర్నలిస్టులను కష్టకాలంలో ఆదుకొని, వారి సమస్యలను పరిష్కరించి జర్నలిస్టులకు అండదండగా ఉండేది కేవలం టియుడబ్ల్యూజే ఐజేయు మాత్రమే అని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. సోమవారం ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దోసపాటి అజయ్ కుమార్, ధర్మ గంట తెలుగు దినపత్రిక జిల్లా స్టాపర్ మామిడి శంకర్, స్థానికం తెలుగు దినపత్రిక జిల్లా స్టాపర్ అజ్మీర విక్రమ్ నాయక్, మామిడి రవి, వెంకన్న తదితరులు టి యు డబ్ల్యూ జే ఐజేయులో సభ్యత్వం తీసుకున్న సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, హెల్త్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు ఇలా ఏ జర్నలిస్టుకు కూడా అవసరమైన అన్ని రకాల సదుపాయాల కోసం అతిపెద్ద సంఘం అయిన టీయూడబ్ల్యూజే ఐజేయు కృషి చేస్తుందని వివరించారు. కల్లబొల్లి కబుర్లు చెబుతూ చీలికలు పేలికలు అవుతున్న సంఘాలు, గుర్తింపు లేని సంఘాలు, అధికారిక గుర్తింపు కోల్పోయిన సంఘాల వారు చెప్పే మాయమాటలకు జర్నలిస్టులు మోసపోవద్దని హితవు పలికారు. జర్నలిస్టుల కోసం కొట్లాడే దమ్మున్న ఏకైక సంఘం టి యు డబ్ల్యూ జే ఐజేయు మాత్రమే అని స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే ఐజేయు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు డాక్టర్ కృష్ణ బంటు మాట్లాడుతూ జిల్లాలో టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యత్వ క్యాంపెయిన్ కు అనూహ్య స్పందన లభిస్తుందని, మరో రెండు రోజుల్లో సభ్యత కార్యక్రమం ముగుస్తున్నందున ఇంకా ఎవరైనా జర్నలిస్టులు టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘంలో చేరాలనుకుంటే జిల్లా, ఆయా మండలాల బాధ్యులను సంప్రదించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయకుమార్, జిల్లా నాయకులు పులుసు నాగరాజు, సుంకర పోయిన వెంకటయ్య, కందుల నాగరాజు, తండు వెంకన్న, షేక్ రషీద్, ఉయ్యాల నరసయ్య, లింగాల సాయిబాబా, దుర్గం బాలు, వెంకన్న, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి జునుగురి గణేష్ జన్మదిన వేడుకలు!!

**ఖానాపూర్ ఆర్సి మన దునియా మే; 25.**



మంచిర్యాల జిల్లా జన్నారం మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి జునుగురి గణేష్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు గణేష్‌తో కేక్ కట్ చేపించి,ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. పార్టీ బలోపేతానికి,ప్రభుత్వ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో గణేష్ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఆయన మరెన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని,భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామన్‌పల్లి సర్పంచ్ పేరం శ్రీనివాస్,ఉప సర్పంచ్ భరత్ నాయక్,మండల యువ నాయకులు బందేల ప్రేమ్ సాగర్,కొండపల్లి మహేష్,కోడి సృజన్,మూగల వెంకటేష్‌లతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు,అభిమానులు,యువకులు పాల్గొన్నారు.

## అంకుషాపూర్‌లో గాలి బీభత్సం


**నేలమట్టమైన ఇండ్లు,బాధితులకు తక్షణ సాయం చేయాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము డిమాండ్**

**మన దునియా హుజురాబాద్ నియోజకవర్గం**




జమ్మికుంట మండలం అంకుషాపూర్ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం సుమారు 3:30 గంటలకు వీచిన భారీ గాలి దుమారం గ్రామంలో బీభత్సం సృష్టించింది. బలమైన ఈదురుగాలులకు పలు ఇండ్లు నేలమట్టమవగా, మరికొన్ని ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. ఇంటి సామగ్రి ధ్వంసమై బాధిత కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయి. ఘటన విషయం తెలుసుకున్న తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము గ్రామాన్ని సందర్శించి బాధితులను పరామర్శించారు. ప్రకృతి విపత్తుతో నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జమ్మికుంట తహసిల్దార్ మరియు జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి నష్టాన్ని అంచనా వేసి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అలాగే నిరాశ్రయులైన కుటుంబాలకు తాత్కాలిక వసతి, అవసరమైన నిత్యావసర సరుకులు అందించేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## మళ్లీ భారీగా పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు!

**మన దునియా,హైదరాబాద్:మే 25**



దేశవ్యాప్తంగా మరోసా రి భారీగా పెట్రోల్, డీజిల్,ధరలు పెరిగాయి,ఇదిలా ఉండగా దేశంలో ఇంధన ధరలు పెరగ డం ఇది నాలుగో సారి.. తొలిసారి పెట్రోల్‌రూ.3 పెంచిన ప్రభుత్వం ఆ తర్వాత రూ..87 పైసలు పెంచింది, ఇవ్వాళ మరోసారి చమురు ధరలు పెంచింది, పెంచిన ధరల వివ రాల ప్రకారం లీటర్ పెట్రోల్ పై రూ.2.84 డీజిల్ పై రూ"2.86 చొప్పున ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెంచాయి, పెంచిన ఈ ధరలు ఈరోజు ఉదయం 6 గంటల నుంచి అమ లులోకి వచ్చినట్లు తెలుస్తుంది..ఇప్పటికే మూడు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన విషయం పాఠకులకు తెలిసింది, సామాన్య ప్రజలపై తీవ్ర ప్రభావా న్ని చూపే అవకాశం ఉంది. ప్రస్తుతం పశ్చిమాసియాలో నడుస్తున్న యుద్ధ వాతావరణం కారణం గా ప్రపంచ వ్యాప్తంగా ఇంధన ధరలు పెరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 20% చమురు రవాణా జరిగే స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్ మార్గం గుండా రవాణా నిలిచిపోవడంతో చమురు సరఫరా ఆగిపోయింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధరలు భారీగా పెరిగాయి. బ్యారెల్ ధర వి100 మార్కును దాటిపోవ డంతో భారత్‌లో ఇంధన ధరలను పెంచక తప్పలేదు. అయితే అంతర్జాతీ యంగా ముడిచమురు ధరలు పెరిగినప్పటికీ, దేశీయ చమురు మార్కెటింగ్ కంపెనీలు గత కొన్ని వారాలుగా సామాన్యులపై భారం పడకుండా ధరలను స్థిరంగా ఉంచాయి. దీనివల్ల ఆ కంపెనీలు దాదాపు రూ.1000 కోట్ల భారం పడుతుం దని ప్రభుత్వం చెప్పుకొచ్చింది. ఈ నష్టాలను భర్తీ చేసుకు నేందుకే మళ్ళీ ధరల ను పెంచుతున్నట్టు కేంద్రం పేర్కొంది.

## ప్రజలకు,ప్రభుత్వానికి వారధిల డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్: పోతర వేణి శ్రీలత క్రాంతి!

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:మే 25**



పెద్దపల్లి జిల్లా మంథని మండల కేంద్రంలోని మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్,లో ఇటీవల నూతనంగా ఎన్నికైన, అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను మంథని మున్సిపల్ పరిధిలోని 6వ వార్డ్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి, సోమవారం ఘనంగా సన్మానించారు. కాగా..నూతన కార్యవర్గ సభ్యులకు సాలువాలతో సన్మా నించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీలత క్రాంతి మాట్లాడుతూ.. మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ పాత్రికేయులు మండ లంలో పారదర్శకంగా బాధ్యతయుతంగా ప్రజా సమస్యలపై పరిష్కారానికి బాటలు వేస్తూ.. సమాజానికి సేవలు అందిస్తున్నా రని,వారు అన్నారు. జర్నలిజం అనేది సమాజానికి అద్దం పట్టే వృత్తి అని ఎవరికి భయపడకుండా ప్రజలకు,ప్రభుత్వానికి వారదిగా నిలిచి క్షేత్ర స్థాయిలో సమాజంలో ఉన్న సమస్యలను వెలికి తీసి పరిష్కా రానికి చొరవ చూపాల న్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొడారి మల్లేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహావాది సతీష్ కుమార్, మండల కన్వీనర్, ఏ గోలపు సంతోష్ గౌడ్, మండల కో కన్వీనర్ కాచర్ల శంకర్, డివిజన్ కార్యవర్గ సభ్యులు రామడుగు సాయి శ్రీనివాస్, డివిజన్ కార్యవర్గ సభ్యుడు మాదేశి శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో అవార్డుల ప్రదానోత్సవం

**సమాచార హక్కు చట్టం సాధన కమిటీకి "బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్, 2026 పురస్కారం**

**మన దునియా**

తెలంగాణలో సమాచార హక్కు చట్టం--2005 అమలు, పౌర హక్కుల పరిరక్షణ, పారదర్శక పరిపాలన కోసం నిరంతరం కృషి చేస్తున్న సమాచార హక్కు చట్టం సాధన కమిటీ, (ఎస్ హెచ్ సి ఎస్ సి) కి, అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రదానం చేసిన ప్రతిష్టాత్మక "బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ -- 2026" అవార్డును కమిటీ ప్రతినిధులు హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా ఘనంగా స్వీకరించారు.ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతితో పాటు సంస్థ ప్రధాన నాయకులు, ప్రతినిధులు పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జాతీయ, రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయి కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అవార్డు స్వీకరణ అనంతరం రవీంద్రభారతి ప్రాంగణం కమిటీ సభ్యుల హర్షధ్వానాలు, అభినందనలతో మార్మోగింది. ఈ సందర్భంగా మాట్లాడిన జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ,"ఈ అవార్డు సమాజంలో మనం తీసుకొస్తున్న మార్పుకు, ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతకు గుర్తింపు. కమిటీ సభ్యులందరి అలుపెరగని కృషి వల్లే ఈ గౌరవం సాధ్యమైంది. ఈ పురస్కారం భవిష్యత్తులో మరింత బాధ్యతను పెంచింది. ఇదే స్ఫూర్తితో ప్రజాక్షేత్రంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం" అని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ అధికారిక పురస్కారం అందుకోవడంతో కమిటీ సభ్యుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. పలువురు ప్రముఖులు, సామాజిక విశ్లేషకులు కమిటీకి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కడమంచి అజయ్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు అరవింద్ స్వామి, బాపయ్య, బోగం విష్ణు, ముచ్చర్ల మల్లేష్, మూల జితేందర్ రెడ్డి, గుడ్డేటి ప్రవీణ్, దీపక్ కులకర్ణి, శ్రవణ్, రేపాక కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీలకు కేంద్రం నిధులు విడుదల!

**మన దునియా,హైదరాబాద్:మే 25**




తెలంగాణలోని గ్రామపంచాయతీలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టలాడుతున్న తరుణంలో గ్రామీణ స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర 16వ ఆర్థిక సంఘం భారీగా నిధులను కేటాయించింది. ముఖ్యంగా గ్రామాల్లో వీధి దీపాల, నిర్వహ ణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వంటి ప్రాథమిక సేవలను కొనసాగించడంలో పంచాయతీలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి, కొంతకాలంగా పాలక వర్గాలేని కారణంగా గ్రామ పంచాయతీలకు భారీగా నిధులు నిలిచిపోయాయి, దీంతో కేంద్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 వరకు ఐదేళ్ల కాలానికి గాను తెలంగాణ రాష్ట్రానికి రూ.9,968 కోట్ల నిధులను మంజూరు చేసింది, దీనితోపాటు ఈ నిధుల వినియో గం, పర్యవేక్షణ, పార దర్శకతపై కేంద్ర ప్రభు త్వం స్పష్టమైన మార్గ దర్శకాలను జారీ చేసింది. ఈ నిధులను కేవలం గ్రామ పంచా యతీల,మౌలిక సదు పాయాల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణ, గ్రామీణ రహదారులు, స్ట్రీట్ లైట్‌ల ఏర్పాటు వంటి ప్రజా సేవల కోసమే వినియోగించాలని కేంద్రం స్పష్టం చేసింది. అయితే ఈ గ్రాంట్లను ఎలాంటి పరిస్థితుల్లో నూ ప్రభుత్వ ఉద్యోగు ల వేతనాలు, పెన్షన్ల చెల్లింపుల కోసం ఉపయోగించరాదని ఖచ్చితమైన నిబంధన విధించింది.నిధుల దుర్వినియోగానికి తావులేకుండా ఉండేం దుకు కేంద్రం కఠినమై న పర్యవేక్షణ నిబం ధనలను తెచ్చింది. ప్రతి స్థానిక సంస్థ ఎప్పటికప్పుడు తమ వ్యయ వివరాలను ప్రజలకు అందుబా టులో ఉంచాలని పేర్కొంది. త్రైమాసిక, వార్షిక పురోగతి నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని, వాటి ఆధారంగా సమగ్ర నివేదికలను రాష్ట్రం కేంద్రానికి సమర్పించా లని ఆదేశించింది. ఆడిట్‌లో ఏవైనా లోపాలు గుర్తిస్తే తక్షణమే సరిదిద్దాలని, అవకతవకలు, నిధుల దుర్వినియోగం జరిగి నట్లు తేలితే చట్టపర మైన కఠిన చర్యలు తీసుకోవాలని దీనిపై తగిన పరిపాలన ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని ఆదేశించింది.ఐదేళ్ల కాలానికి ఆర్థిక సంఘం దేశం మొత్తా నికి రూ.4,35,236 కోట్లను గ్రాంట్లుగా ప్రక టించింది. ఇందులో 80 శాతం నిధులు నేరుగా పంచాయతీ లకు, 10 శాతం మండ ల పరిషత్‌లకు, మరో 10 శాతం జిల్లా పరిష త్‌లకు దక్కుతాయి. ఈ నిధులను ఏటా జూన్, అక్టోబర్ నెలల్లో రెండు విడతల్లో విడుదల చేస్తారు.2026 నాటి అంచనా ల ప్రకారం గ్రామీణ జనాభాకు 90 శాతం, రాష్ట్ర వైశాల్యానికి 10 శాతం వెయిటేజీ ఇచ్చారు. ఈ లెక్కన తెలంగాణ గ్రామీణ జనాభాకు 1.92 శాతం, వైశాల్యానికి 0.37 శాతం చొప్పున మొత్తం రూ.9,968 కోట్ల నిధులు దక్కాయి.

## క్వారీలు, స్టోన్ క్రషర్లను మూసివేయాలి

**మన దునియా.**



హనుమకొండ కలెక్టర్‌కు కొత్తగట్టు గ్రామస్తుల ఫిర్యాదు హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని కొత్తగట్టు పరిసరాల్లో నిబంధనలను బేఖాతరు చేస్తూ నడుస్తున్న అక్రమ క్వారీలు, స్టోన్ క్రషర్లపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వాటి అనుమతులను రద్దు చేయాలని కొత్తగట్టు గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామ నివాస గృహాలకు, జాతీయ రహదారికి అత్యంత సమీపంలో సాయిరాం, మహిపాల్, శ్రీ వెంకటేశ్వర, శ్రీ లక్ష్మి, స్పార్క్ ఇన్ఫ్రా, అనుషా ఇండస్ట్రీస్, శ్రీనివాస వంటి పలు స్టోన్ క్రషర్లు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రషర్లలో జరుపుతున్న భారీ బోర్ బ్లాస్టింగ్‌ల (పేలుళ్ల) తీవ్రతకు గ్రామంలోని ఇళ్లు దెబ్బతింటున్నాయని, ఇళ్లలో ఉండాలంటేనే భయమేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

నేలమట్టమైన కాకతీయుల కాలం నాటి ఆలయాలు

ఈ అక్రమ మైనింగ్ కారణంగా గుట్టపై ఉన్న కాకతీయుల కాలం నాటి పురాతన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలు పూర్తిగా నేలమట్టమయ్యాయని గ్రామస్తులు వాపోయారు. క్వారీల నుంచి వస్తున్న విపరీతమైన దుమ్ము, కాలుష్యం కారణంగా స్థానికులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని, చుట్టుపక్కల పంటలు పూర్తిగా నాశనమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారీ వాహనాల రాకపోకల వల్ల రోడ్లన్నీ ధ్వంసమయ్యాయని తెలిపారు. ?జనవాసాల మధ్య, జాతీయ రహదారి పక్కన నిబంధనలు ఉల్లంఘించి చేస్తున్న బోర్ బ్లాస్టింగ్‌లను, అక్రమ మైనింగ్‌ను తక్షణమే నిలిపివేయాలని, ?పర్యావరణ చట్టాలను గాలికొదిలేసి నడుస్తున్న సదరు క్వారీలు, క్రషర్ల లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేయాలని, ?'శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్' యాజమాన్యం చెరువు శిఖంలో చేస్తున్న అక్రమ డంపింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**స్పందించిన కలెక్టర్**

ఈ దారుణమైన పరిస్థితిని అరికట్టి తమను కాపాడాలని గ్రామ ప్రజలు కోరగా, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ ఫిర్యాదుపై తదుపరి విచారణ జరిపి, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా హనుమకొండ మైనింగ్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో డిజిపి శ్రీ సివి ఆనంద్ విస్తృత తనిఖీలు

**మన దునియా,హైదరాబాద్,మే 25**

రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సివి ఆనంద్ సోమవారం నాడు విస్తృత తనిఖీలు నిర్వహించారు. కార్యాలయంలోని అన్ని విభాగాలను ఆయన స్వయంగా పరిశీలించారు. దాదాపు మూడు గంటల పాటు సాగిన ఈ తనిఖీల్లో డిజిపి అధికారులకు, సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.కార్యాలయంలోని అన్ని విభాగాలు అత్యంత పరిశుభ్రంగా ఉండాలని, విధి నిర్వహణలో మరింత సమర్థతను చాటాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఆఫీస్ రూపురేఖలు మార్చేలా గోడలు, అల్మారాలు, టేబుళ్లకు ఒకే విధమైన (స్టాండర్డైజ్డ్) రంగులు వేయించాలని సూచించారు. కార్యాలయంలో ఎక్కడపడితే అక్కడ ఫైళ్లను ఉంచకుండా, తక్షణమే వాటిని రికార్డు రూమ్‌కు తరలించాలని స్పష్టం చేశారు. అలాగే కాన్ఫరెన్స్ హాల్, ట్రైనింగ్ హాల్ సహా ఇతర గదులను మరింత విశాలంగా మార్చేందుకు వీలుగా రీ-డిజైనింగ్ (పునర్నిర్మాణం) చేయాలని అధికారులతో చర్చించారు.ఈ తనిఖీల్లో డిజిపి సివి ఆనంద్ వెంట పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. డీజీ (లా అండ్ ఆర్డర్) మహేష్ ఎమ్. భగవత్, డీజీ (ఆర్గనైజేషన్ ఒ హోంగార్డ్స్) స్వాతి లక్రా, డీజీ (టెక్నికల్ సర్వీసెస్) వి.వి. శ్రీనివాసరావు, డీజీ (సీఐడీ) చారు సిన్హా, ఐజీలు చంద్రశేఖర్ రెడ్డి, గజరావు భూపాల్ తదితరులు తమ తమ విభాగాల పనితీరు, ప్రస్తుతం కొనసాగుతున్న కార్యకలాపాలను డీజీపీ సీవీ ఆనంద్‌కు వివరించారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# వివాహేతర సంబంధం బట్టబయలు.. ప్రియుడితో కలిసి భర్త హత్య, జేసీబీతో పూడ్చిపెట్టిన భార్య!

**మన దునియా,సంగారెడ్డి జిల్లా:మే 25**

సంగారెడ్డి జిల్లాలో వివాహేతర సంబంధం దారుణ హత్యకు దారితీసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసి.. అనంతరం జేసీబీతో గొయ్యి తీయించి మృతదేహాన్ని పూడ్చిపెట్టిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణఖేడ్ మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన ముత్యం రెడ్డికి.. మనూరు మండలానికి చెందిన కల్పనతో 12 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి 11 ఏళ్ల కుమారుడు, 9 ఏళ్ల కుమార్తె ఉన్నారు. బయటకు సాఫీగా కనిపించిన ఈ కుటుంబ జీవితం మూడు నెలల క్రితం కొత్త మలుపు తిరిగినట్లు తెలుస్తోంది.నారాయణఖేడ్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న కల్పనకు.. మనూరు మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన బేగరి పండరి అలియాస్ చింటూతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమంగా వివాహేతర సంబంధంగా మారినట్లు పోలీసులు వెల్లడించారు.తమ సంబంధానికి భర్త ముత్యం రెడ్డి అడ్డుగా ఉన్నాడని భావించిన కల్పన, చింటూ కలిసి అతడిని హత్య చేయాలని పథకం రచించినట్లు సమాచారం. పథకం ప్రకారమే ముత్యం రెడ్డిని హత్య చేసిన నిందితులు.. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు గ్రామ శివారులోని తమ వ్యవసాయ పొలంలో జేసీబీతో పెద్ద గొయ్యి తీయించి.. మృతదేహాన్ని పూడ్చిపెట్టి పైభాగంలో రాళ్లు వేసి ఆనవాళ్లు కనిపించకుండా చేసినట్లు పోలీసులు తెలిపారు.హత్య





అనంతరం భర్త కనిపించడం లేదంటూ కల్పన పోలీసులకు ఫిర్యాదు చేసి.. మిస్సింగ్ డ్రామా ఆడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఘటన జరిగి తొమ్మిది రోజులు గడిచినా కేసులో పురోగతి లేకపోవడంతో.. కల్పన ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు తమదైన శైలిలో విచారణ చేపట్టారు.చివరకు పోలీసుల విచారణలో అసలు విషయం బయటపడింది. తామే ముత్యం రెడ్డిని హత్య చేసి పూడ్చిపెట్టినట్లు కల్పన, చింటూ ఒప్పుకున్నట్లు సమాచారం. అనంతరం పోలీసులు నిందితులు చెప్పిన ప్రదేశానికి వెళ్లి మృతదేహాన్ని వెలికితీశారు. తహశీల్దార్ సమక్షంలో అక్కడే పంచనామా నిర్వహించి.. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రస్తుతం కేసుపై పోలీసులు మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## వెంకటాపురం మండలంలోఅన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కలెక్టరేట్ ప్రజావాణిలో మెమొరండం అందజేసిన ఏజెన్సీ నేతకాని రాష్ట్ర అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకానికి

**మన దునియా, వాజేడు ,మే 25**

ప్రజా రవాణా సౌకర్యార్థం వెంకటాపురం ఆర్థిక అభివృద్ధి కొరకు వరంగల్ మేడారం మీదుగా నూగురువెంకటాపురం బీజాపూర్ దంత్యవాడ వరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని వెంకటాపురం మండల పరిధిలోని వివిధ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ములుగు జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు అందజేసినట్లు ఏజెన్సీ నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని తెలిపారు వెంకటాపురం మండల అభివృద్ధి కోరుకునే సామాజిక కార్యకర్తగా మండల పరిధిలో మరియు పరిసర గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను ప్రాంతీయ అభివృద్ధికి అవసరమైన అంశాలను జిల్లా కలెక్టర్ గారికి తెలియజేశారు పరిపాలన సంస్కరణలు ప్రాంతీయ గుర్తింపు మండలం పేరు మార్పు ములుగు జిల్లాలో రెండు మండలాలు వెంకటాపురం పేరుతో ఉండడం వల్ల భవిష్యత్తులో పరిపాలన అభివృద్ధి పరంగా ఆటంకాలు కలిగే అవకాశం ఉంది కావున మా వెంకటాపురం కేంద్రంగా ఉన్న వెంకటాపురం మండలాన్ని నూగురు వెంకటాపురం మండలం గా పేరు మార్చాలని కోరుచున్నాము రెవిన్యూ డివిజన్ అసెంబ్లీ నియోజకవర్గం భౌగోళిక దృష్ట్యా నుగూరూ వెంకటాపురం మండలాన్ని నూతన రెవిన్యూ డివిజన్ గా మరియు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు కోరుచున్నాము రోడ్లు పునర్నిర్మాణం మౌలిక వసతులు వెంకటాపురం మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ రోడ్లు నిర్మాణం వెంకటాపురం మండల కేంద్రం నుండి పాత మరికల రోడ్డు మీదిగా ఏడ్జెర్లపల్లి వరకు ఉన్న పంటచేనులకు ఉపయోగపడే తారు రోడ్డు పూర్తిగా ధ్వంసం అయినది దీనిని వెంటనే పునర్దించాలి బెస్తగుణం పంచాయతీ పరిధిలోని వాడగూడెం గ్రామం ఎంపీపీ ఎస్ స్కూల్ నుండి మరికల రోడ్డు వరకు ఉన్న ధ్వంసమైన తారు రోడ్డును పునర్మించాలి బెస్తగూడెం పంచాయతీ పరిధిలో రామాలయం నుండి పంటసేనుల వరకు ఉన్న తారు రోడ్లు పునర్నిమించాలి మండలం ధర్మారం నుండి చెరుకూరు వరకు ఉన్న ద్వంశమైన తారు రోడ్డును వెంటనే బాగు చేయాలి. పంచాయతీ వసతులు ప్రజాభవనాలు బెస్త గూడెం పంచాయతీ భవనం బెస్తగూడెం పంచాయతీకి ఇంతవరకు సొంత పంచాయతీ భవనం లేదు కావున తక్షణమే నూతన పంచాయతీ భవనాన్ని మంజూరు చేయాలి బెస్త గూడెం పంచాయతీ పరిధిలో ప్రజలు సౌకర్యార్థం ఒక కమ్యూనిటీ భవనం మరియు గ్రంథాలయం ఏర్పాటు చేయాలి మరికాల పంచాయతీ అభివృద్ధి మరికాల పంచాయతీని కూడా అన్ని రంగాల్లో ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేయవలసిందిగా కోరుతున్నాను ఉపాధి అవకాశాలు పరిశ్రమలు మా ప్రాంతంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మరియు పేద ప్రజలకు నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వెంకటాపురం మండల కేంద్రంలో కనీసం రెండు పరిశ్రమలు ఏర్పాటు చేయాలి రైల్వే లైన్ నిర్మాణం వరంగల్ నుండి ములుగు మేడారం ఏటూరునాగారం ఎడ్జెర్లపల్లి మీదుగా వెంకటాపురం వరకు అలాగే వెంకటాపురం నుండి చత్తీస్గడ్ లోని బీజాపూర్ దంతేవాడ వరకు నూతన రైల్వే లైన్ నిర్మాణ పనులు చేపట్టేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని మనవి కావున గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారు స్పందించి వెనకబడిన మా ఏజెన్సీ ప్రాంత ప్రజల సంక్షేమం మరియు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పై సమస్యలన్నింటిని త్వరగా తిను పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు అలాగే వెంకటాపురం మండలం అభివృద్ధి కొరకు రైల్వే లైన్ కొరకు గౌరవ కేంద్ర రైల్వే మంత్రి శాఖకు అసెంబ్లీ రెవెన్యూ డివిజన్ కొరకు రోడ్ల నిర్మాణాలు అభివృద్ధి కొరకు ఆయా సేకలకు త్వరలో లేఖ రాస్తున్నట్టు ఏజెన్సీ నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మండల అభివృద్ధి సామాజిక కార్యకర్త జాడీ ఈశ్వర్ నేతకాని తెలిపారు




## ప్రజా రవాణాను అడ్డుకోవడం సరైనది కాదు జిల్లా మంత్రి అటవీశాఖ అధికారులతో మాట్లాడి అడ్డంకులను నిలుపుదల చేయాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు గారా సదా క్రీన్ డిమాండ్ చేశారు







**మన దునియా, వాజేడు ,మే 25**

చెరుకూరు నుండి ధర్మవరం ఆర్ అండ్ బి రోడ్డును నిర్మాణ పనులు ప్రారంభం చేయాలని ఫారెస్ట్ అడ్డంకులు నిలుపుదల చేయాలని జిల్లా మంత్రి సీతక్క ఫారెస్ట్ శాఖ తో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్మవరం రోడ్డుమీద ప్లే కార్డుతో నిరసన తెలుపడం జరిగింది అనంతరం సిపిఎం మండల కమిటీ సభ్యులు గారా సదా క్రిన్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాల నుండి ప్రజలు గుంతల రోడ్డులో ప్రయాణం చేయాల్సి వస్తుందని పట్టించుకునే నాథుడే లేరని రోడ్డు సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మంత్రి సీతక్క గార్లకు వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోకున్న పాపన్న పోలేదని వారు అన్నారు 4 పంచాయతీల ప్రజలు ఈ రోడ్డు కోసం నానా ఇబ్బందులు పడుతుంటే ప్రజాప్రతినిధులు అధికార ప్రతిపక్షం బడా నాయకులకు చీమకుట్టినట్టు కూడా లేదని వీరికి ప్రజా సమస్యలు పట్టవా అని వారు మాట్లాడుతూ అన్నారు అత్యవసర సమయంలో అంబులెన్స్ రావాలన్నా స్కూల్ బస్సు రావాల న్న నరకం చూస్తున్నారని ప్రయాణంలో భారీ వాహనాలు వచ్చినప్పుడు పక్కకు తప్పుకోవటానికి కూడా స్థలం లేక అనేకమంది ప్రమాదాలకు గురయ్యారని అయినా ప్రభుత్వానికి చలనం రాలేదని ఇకనైనా ప్రభుత్వం స్పందించకపోతే రోడ్డు సమస్యలతో బాధపడుతున్న గ్రామాల ప్రజలు బందుకు పిలుపునివ్వడంతో పాటు రోడ్డు దిగ్బంధనకు పిలుపు ఇవ్వడం జరుగుతుందని వారు మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గౌరారపు చంద్రశేఖర్ బలుసు పార్టీ నరేష్ ముత్యబోయిన మహేందర్ కురుసం రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కృష్ణాపురంలో ఉచిత మొబైల్ ఏఐ చెస్ట్ ఎక్స్రే స్కానింగ్ క్యాంపును ఆర్ బి ఎస్ కె. డాక్టర్ నవీన్ ఆధ్వర్యంలో



**మన దునియా,వాజేడు, మే 25**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా టీవీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా కృష్ణాపురం సర్పంచ్ పూణేం విజయబాబు సమక్షంలో డాక్టర్ ఆర్.బి.ఎస్.కె నవీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది 25 -05-2026 రోజు వాజేడు మండలం కృష్ణాపురం గ్రామంలో ఎంపీయుపిఎస్ స్కూల్ నందు పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మొబైల్ ఏఐ ఎక్రే చస్ట్ స్కానింగ్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం నందు 117 మందికి ఈ ఎక్రే తీయడం జరిగింది అందులో 32 మంది టీబి మరియు టీబీ యేత్తర అనుమానితులను గుర్తించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ ఆర్.బి.ఎస్.కె మాట్లాడుతూ క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా క్షయ నివారణ అధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ స్కానింగ్ క్యాంపును నిర్వహించడం జరిగింది ఈ క్యాంపులో ముఖ్యంగా డయాబెటిస్ హైపర్ టెన్షన్ జ్వరం దగ్గు ఇతర వ్యాధులు కలిగిన ప్రతి ఒక్కరూ చెస్ట్ ఎక్రే స్కానింగ్ లో పాల్గొన్నారు ఆధునిక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ టెక్నాలజీతో ఐదు నిమిషాలలో ఎక్సరే పరీక్ష పూర్తవుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ పి వేణుగోపాల్ కృష్ణ టి యు వెంకటాపురం ఎస్ టి ఎస్ పి వెంకటేశ్వర్లు గారు ఎక్సరే టెక్నీషియన్ లకన్ గారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది హెచ్ ఏ సుమలత తిరుపతి ఆశ వర్కర్స్ ఆర్ బి ఎస్ కె సిబ్బంది పాల్గొన్నారు గ్రామ పెద్దలు గ్రామ యువత సహకారం ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది

## బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా?

కిడ్నీలో రాళ్లుంటే బీరు తాగితే కరిగిపోతాయని కొన్ని సార్లు వింటుంటాం. ఇది ఎంత వరకు నిజం. బీర్ రాళ్లను కరిగిస్తుందా, రాళ్ళను పగొలగొట్టి వాటిని బయటకు పంపుతుందా? కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది అతిపెద్ద అపోహ. కిడ్నీ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించడానికి పని చేస్తుంది. కిడ్నీలో రాళ్ల వల్ల నొప్పి వస్తోందని, చాలా మంది ఆ రాళ్లను తొలగించుకోవడానికి బీరు తాగడం ప్రారంభిస్తారు. ఇప్పుడు బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య తీరుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి ఈ విషయంలో అసలు నిజం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. ఇది కేవలం అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి శాస్త్రీయ ఆధారం లేదు. అధ్యయనం ప్రకారం, బీర్ ఒక ఆల్కహాలిక్ డ్రింక్. ఇది ఒక మూత్రవిసర్జన, దీనిని తాగినప్పుడు సాధారణం కంటే ఎక్కువ మూత్రం ఉత్పత్తి అవుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు తీయడంలో సహాయపడుతుంది, అయితే ఇది ఇప్పటివరకు ఏ అధ్యయనంలో నిరూపించబడలేదు, అందుకే డాక్టర్ రోగికి బీర్ తాగమని సలహా ఇవ్వడు. సిఫార్సు చేయబడదు. రోగి కిడ్నీలో రాళ్ళను తొలగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బీర్ తాగడం ప్రారంభిస్తే, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉండవచ్చు, అది వ్యసనానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది, అయితే ఎక్కువ బీర్ తాగడం వల్ల మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే డీహైడ్రేషన్ కూడా వస్తుంది, మీ మూత్రపిండాలు దెబ్బతింటాయి. అయితే, మద్యం ఏ సందర్భంలోనైనా హానికరం. రెగ్యులర్ బీర్ తాగేవారిలో ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడం, మూత్రాన్ని వడపోత చేయడం, తద్వారా వ్యర్థాలను బయటకు నెట్టివేయడం కిడ్నీల పని, అయితే ఆహారంలో క్యాల్షియం, పొటాషియం, మినరల్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీల నుంచి వ్యర్థ పదార్థాలు పూర్తిగా తొలగిపోవు. తరువాత, ఈ వ్యర్థ పదార్థాలు క్రమంగా పేరుకుపోతాయి మరియు రాళ్ల రూపాన్ని తీసుకుంటాయి, దీనిని వైద్య భాషలో కిడ్నీ స్టోన్ అంటారు.

## వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు



వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్ఫరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపొండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# షుగర్ ఫ్రీ స్నాక్స్ ఆరోగ్యానికి మంచిదా?

కాలం మారుతున్న కొద్దీ మనం తినే ఆహారంలో కూడా విషపూరిత అంశాలు చేరిపోతున్నాయి. మనం రోజూ తినే ఆహారమే నేడు మనిషి ఎదుర్కొంటున్న అనేక వ్యాధులకు కారణం. మొదట్లో, చెడుకు బానిసలుగా ఉన్నవారు మాత్రమే అనారోగ్యానికి గురవుతారు. అయితే ఇప్పుడు మనం తినే ఆహారంలో కాస్త మార్పు వచ్చినా గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ మధ్య కాలంలో షుగర్, స్థూలకాయం, క్యాన్సర్ వంటి సమస్యలు పంచదారతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల వస్తాయని చెప్పారు. అందువల్ల, చాలా మంది ప్రజలు చక్కెర ఆహారాలకు దూరంగా ఉండటం , చక్కెర లేని ఉత్పత్తులను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని గడుపుతున్నారని అనుకుంటారు. అయితే మనం అనుకున్నట్లుగా చక్కెర రహిత ఉత్పత్తులు నిజంగా ఆరోగ్యానికి మంచివేనా? దీని గురించి నిపుణులు ఏమంటారు? పేరు సూచించినట్లుగా, చక్కెరను ఉపయోగించకుండా చక్కెర రహిత ఉత్పత్తులు తయారు చేయబడతాయి . కానీ తీపి రుచిని అందించడానికి తక్కువ కేలరీలతో ప్రత్యామ్నాయ స్వీటెనర్లను ఉపయోగిస్తారు. అస్పర్టమే సాధారణంగా అటువంటి చక్కెర రహిత ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. వీటిని సాధారణంగా చూయింగ్ గమ్ , బేకింగ్ సోడాలో ఉపయోగిస్తారు. అస్పర్టమే కాకుండా, సాచరిన్ , సుక్రలోజ్ కూడా సాధారణంగా చక్కెర రహిత ఉత్పత్తులలో కనిపిస్తాయి. ఇప్పుడు మన ముందున్న ప్రశ్న ఏమిటంటే, చక్కెరను ఉపయోగించకుండా తయారు చేసే ఈ షుగర్ ఫ్రీ ఉత్పత్తుల వినియోగం నిజంగా ఆరోగ్యానికి మంచిదేనా, పోషకాహార నిపుణుడు అమిత గాద్రే ప్రకారం, చక్కెర కంటెంట్ వినియోగంతో పోలిస్తే చక్కెర లేని స్వీట్లు తీసుకోవడం ఆరోగ్యానికి




మంచిదే. ఉత్పత్తులు. కానీ షుగర్ లేదనే కారణంతో ఎక్కువగా తినడం ప్రారంభిస్తే సమస్యలు వస్తాయి. పండుగల సమయంలో తరచుగా భోజనం చేయడంలో తప్పులేదు. ప్రతిరోజూ షుగర్ ఫ్రీ ఉత్పత్తులను తీసుకోవడం ఖచ్చితంగా మంచిది కాదు. షుగర్ ఫ్రీ క్యాండీలలో కూడా మీరు జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే వాటిలో మీ క్యాలరీలను పెంచే ఇతర పదార్థాలు ఉంటాయి. అమిత ప్రకారం, మీరు వారానికి ఒకసారి చక్కెర లేని ఉత్పత్తిని తీసుకోవచ్చు. మిఠాయిల కోసం మార్కెట్లకు వెళ్లినప్పుడు రెండు రకాల స్వీట్లు దొరుకుతాయి. ఒకదానిలో షుగర్ వాడలేదని రాసి ఉండగా, మరో దానిలో షుగర్ ఫ్రీ అని రాసి ఉంది. మంచి ఆరోగ్యం విషయంలో దేన్ని ఎంచుకోవాలి అనే విషయంలో వినియోగదారులుగా మనం అయోమయం చెందడం సర్వసాధారణం. అయితే రెంటికి ఏమైనా తేడా ఉందా? లేక వీరిద్దరూ మిఠాయిల కోవకు చెందినవారే అనే సందేహం రావడం సహజం. వారు చక్కెరను ఉపయోగించరు లేదా చక్కెర రహితంగా లేబుల్ చేయబడిన ఉత్పత్తులలో చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఏ ఇతర ఉత్పత్తిని ఉపయోగించరు. కానీ ఆ మిఠాయిని తయారు చేయడానికి ఉపయోగించే ఇతర పదార్థాలు తీపి భాగం కలిగి ఉండవచ్చు. కానీ షుగర్ ఫ్రీ ఉత్పత్తులలో చక్కెర ఉండదు. బదులుగా, అస్పర్టమే, సాచరిన్ , సుక్రలోజ్ వంటి పైన పేర్కొన్న పదార్థాలు ఉపయోగించబడతాయి. వీటిలో ఏది తినాలనేది మన ఇష్టం.

## ఈ టీలు తాగితే చాలు.. బెల్లీ ఫ్యాట్ కరిగిపోవడం ఖాయం!



ప్రస్తుత రోజుల్లో స్త్రీ పురుషులు చాలామంది అధిక బరువు బెల్లీ ఫ్యాట్ సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. వీటి కారణంగా చాలామంది వారి సొంత పనులు చేసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతూ ఉంటారు.కొన్ని కొన్ని సార్లు ఈ బెల్లీ ఫ్యాట్ కారణంగా బాడీ షేమింగ్ కామెంట్స్ ని కూడా ఎదుర్కోవాల్సి వస్తూ ఉంటుంది. అయితే ఈ బెల్లీ ఫ్యాట్ ని కరిగించుకోవడం కోసం కొన్ని రకాల టీలు బాగా ఉపయోగపడతాయి అని చెబుతున్నారు. ఇంతకీ ఆ టీ లు ఏవి అన్న విషయానికి వస్తే.. బరువు తగ్గడానికి ఉపయోగించే తీలను స్లిమ్మింగ్ టీలు అని పిలుస్తారు. ఈ స్లిమ్మింగ్ టీకి దాని ప్రభావాన్ని అందించే రెండు ప్రాథమిక పదార్థాలు కెఫిన్ , పాలీఫెనాల్స్. అదనపు ట్రైగ్లిజరైడ్‌లను కరిగించే నిర్దిష్ట ఎంజైమ్‌ను ప్రేరేపించడం ద్వారా, పాలీఫెనాల్స్ భాగం శరీరంలో అధిక ట్రైగ్లిజరైడ్ ఏర్పడే ప్రమాదాన్ని తొలగిస్తుందట. అలాగే శరీరంలో కొవ్వును సైతం కరిగిస్తుందని చెబుతున్నారు. కాగా స్లిమ్మింగ్ టీ తాగడం వల్ల జీవక్రియ రేటును పెంచడంలో సహాయపడుతుందట. ఇది శరీరంలో కొవ్వును చాలా తొందరగా కరిగిస్తుందని, ఇది వినియోగించే కేలరీల పరిమాణాన్ని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. కార్బోహైడ్రేట్లు, చక్కెరలను కొవ్వుగా మార్చకుండా శరీరాన్ని నిరోధిస్తుందట. ఇది శరీరంలో ని కొవ్వు పరిమాణాన్ని తగ్గిస్తుందని, మీరు బరువు తగ్గడానికి కొన్ని సులభమైన కార్యకలాపాలతో స్లిమ్మింగ్ టీని కూడా తాగేస్తే, సులభంగా బరువు తగ్గవచ్చని చెబుతున్నారు వైద్యులు. బయట మార్కెట్లో మనకు అనేక రకాల స్లిమ్మింగ్ టీలు అందుబాటులో ఉన్నాయి. వాటిని తాగడం వల్ల ఈజీగా మీరు అధిక బరువుతో పాటు బెల్లీ ఫ్యాట్ ని కూడా కరిగించుకోవచ్చు.

## ఈ ఫేస్ ప్యాక్ ట్రై చేస్తే చాలు.. నిముషాల్లో స్కిన్ మెరిసిపోవాల్సిందే!

చాలామంది స్త్రీ పురుషులు అందంగా కనిపించడం కోసం వేలకు వేలు డబ్బులు ఖర్చు చేస్తూ ఉంటారు. బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరుగుతూ, రకరకాల బ్యూటీ ప్రోడక్టులు ఉపయోగిస్తూ ఉంటారు. ఇంకొందరు సహజంగా కనిపించే అందం కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. కొందరు ఫంక్షన్ల కోసం నిమిషాల్లోనే మెరిసిపోయే స్కిన్ కావాలని కోరుకుంటూ ఉంటారు. మరి అలాంటి వాళ్ళు ఎటువంటి ఫేస్ ప్యాక్ ట్రై చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. అందులో మొదటిది శనగపిండి, పసుపు ఫేస్ ప్యాక్ కూడా ఒకటి. ఈ ప్యాక్ చేయడానికి మీరు రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండి, ఒక టీస్పూన్ పసుపు పొడిని కలపాలి. పేస్ట్ చేయడానికి పాలు లేదా రోజ్ వాటర్ ఉపయోగించవచ్చు. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత శుభ్రం చేస్తే సరిపోతుందట. మరొక రెమిడీ విషయానికి వస్తే.. బంగాళదుంప అలోవెరా, శెనగపిండి ఫేస్ ప్యాక్.. అయితే ఈ ప్యాక్ చేయడానికి బంగాళదుంప గుజ్జు, అలోవెరా జెల్ , రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండిని కలపాలి. మీరు పేస్ట్ చేయడానికి నీటిని ఉపయోగించవచ్చు. ఈ ఇన్ ఫేస్ ప్యాక్‌ని అప్లై చేసి, మీ చర్మంపై 10 నిమిషాల పాటు ఉంచి, తర్వాత శుభ్రం చేయవచ్చని చెబుతున్నారు. మరో ఫేస్ ప్యాక్ విషయానికి వస్తే.. నిమ్మకాయ టమాటో ఫేస్ ప్యాక్ తో ఇన్స్టాంట్ అందాన్ని పొందవచ్చు అని చెబుతున్నారు. మరి ఈ మిశ్రమాన్ని ఎలా తయారు చేసుకోవాలి అన్న విషయానికి వస్తే.. ఈ ప్యాక్ కోసం, టొమాటో గుజ్జును తీసుకొని, ఒక టీస్పూన్ నిమ్మరసం జోడించాలి. అలా అప్లై చేసి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తర్వాత ముఖం శుభ్రం చేసుకోవాలి. మెరిసే చర్మం సొంతం కావాలి అనుకున్న వారు కాఫీ పాలు ప్యాక్ ట్రై చేస్తే చాలు. అందుకోసం ఈ రెండు పదార్థాలను 2:1 నిష్పత్తిలో కలిపి, మీ ముఖం మీద అప్లై చేయాలి. పాలలోని లక్షణాలు మీ చర్మానికి స్థితిస్థాపకతను నిర్ధారిస్తాయి. ఇది ముఖంపై ముడతలను తగ్గించడంతో పాటు, ముఖం మెరిసిపోయేలా చేయడంలో సహాయపడుతుందని చెబుతున్నారు.



## ఉద్యోగులు చేయి, మణికట్టు నొప్పితో ఎందుకు బాధపడుతున్నారు..?



నిరంతరం కంప్యూటర్ ముందు కూర్చునే వృత్తి నిపుణులు పని చేయడం సహజం. రోజులో ఎక్కువ భాగం పనికి కేటాయించడం అనేది కొంత మందిలో ఏదో ఒక అవసరం , ఆధునిక జీవనశైలి వలె దీనిని నివారించలేము అనేది కూడా వాస్తవం. చాలా మంది పని నిపుణులు పనిలో ఎక్కువ గంటలు గడపడం వంటి అనేక కారణాల వల్ల వేళ్లు, మణికట్టు, మోచేతులు , చేతుల్లో తీవ్రమైన నొప్పిని అనుభవిస్తారు. ఈ నొప్పిని తనిఖీ చేయకపోతే, ఇది దీర్ఘకాలిక చలనశీలత సమస్యలకు దారి తీస్తుంది. మీరు చేయగలిగే అనేక చేతి వ్యాయామాలు ఉన్నాయి, దీని కోసం డాక్టర్ లేదా ఫిజియోథెరపిస్ట్ మీకు మార్గనిర్దేశం చేయవచ్చు. ఆఫీసుకు వెళ్లేవారిలో చేయి నొప్పికి ఆరు సాధారణ కారణాల గురించి తెలుసుకుందాం. కంప్యూటర్‌ను ఉపయోగిస్తున్నప్పుడు టైపింగ్, మౌస్ ఉపయోగించడం, చేతిని నిరంతరం ఎత్తడం వంటి పునరావృత కదలికలు తరచుగా జరుగుతాయి, ఇది కండరాలు, స్నాయువులు , నరాలలో మంట , మైక్రోట్రామాకు దారితీస్తుంది. ఇది సాధారణంగా మణికట్టు, మోచేతులు , భుజాలను ప్రభావితం చేస్తుంది. కీబోర్డ్ , మౌస్ ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల తరచుగా చేతులు , మణికట్టులో నొప్పి వస్తుంది. కొన్నిసార్లు తప్పు టైపింగ్ టెక్నిక్ లేదా గ్రిప్ ఉపయోగించే అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం మధ్యమధ్యలో చిన్నపాటి విరామాలు తీసుకోవడం, చేతులు, చేతులు, భుజాలను సాగదీయడం వంటి సాధారణ వ్యాయామాలు చేయవచ్చు. మీ కుర్చీ చాలా ఎత్తుగా లేదా చాలా తక్కువగా ఉంటే లేదా మీ డెస్క్ , మానిటర్ సరిగ్గా సర్దుబాటు చేయకపోతే, అది మీ మెడ, భుజాలు , చేతుల్లో ఒత్తిడిని కలిగిస్తుంది . ఈ నొప్పి మీ మణికట్టును ప్రభావితం చేసే కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ , స్నాయువుల వాపు వంటి టెండినిటిస్ వంటి సమస్యలను కలిగిస్తుంది. మీకు సరిపోయేలా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం ఈ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. మీరు విరామం లేకుండా చాలా గంటలు పని చేస్తున్నారని గమనించండి. వ్యాయామం లేకపోవడం లేదా శారీరక శ్రమ లేకపోవడంతో పాటు పెరిగిన పని , ఒత్తిడి తీవ్రమైన నొప్పికి దారి తీస్తుంది. టెన్నిస్ ఎల్బో లేదా గోల్ఫర్స్ ఎల్బో వంటి టెండినిటిస్ (కండరాల వాపు) వంటి పరిస్థితులను నిర్ధారించడానికి మీ వైద్యుడికి వైద్య పరీక్ష సహాయపడుతుంది , ఇవి మోచేయిని ప్రభావితం చేసే సాధారణ సమస్యలు. ముఖ్యంగా పునరావృత కార్యకలాపాలు చేసే వ్యక్తులలో ఈ నొప్పులు సర్వసాధారణం. అలాంటి నొప్పి లేదా అసౌకర్యం ఉంటే, వైద్యుడిని చూడటం మంచిది. ఒక వ్యక్తి పేలవమైన , నిష్క్రియాత్మక జీవనశైలిని నడిపించినప్పుడు , శారీరక శ్రమలకు తక్కువ సమయం ఇచ్చినప్పుడు, వారు కండరాల నొప్పి సమస్యను అభివృద్ధి చేయవచ్చు. అదనంగా, ధూమపానం లేదా ఊబకాయం , మునుపటి గాయాలు లేదా మధుమేహం , ఆర్థరైటిస్ వంటి సమస్యలను కలిగి ఉన్న వ్యక్తులు చేతులు , చేతుల్లో నొప్పిని కలిగి ఉంటారు. దీని కోసం, క్రమం తప్పకుండా స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి , మీ పని స్థలాన్ని మీకు సౌకర్యవంతంగా ఉంచండి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు కూడా చేయించుకోండి.

## తిప్పతీగ ఆకు తింటే తిప్పలన్నీ మాయం..



తిప్పతీగ ఆయుర్వేదంలో చాలా పురాతనమైన ఔషధ మొక్క. దీని ఆకులు, కాండం రెండూ అనేక ఆరోగ్య సమస్యలకు మంచి ఔషధంగా పనిచేస్తాయి. ఈ మొక్కలో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుంది. 1. ఎముకలు: తిప్ప తీగను ప్రధానంగా ఎముకల బలహీనత, విరుగుడు గాయాలు (ఫ్రాక్చర్) సందర్భాలలో ఉపయోగిస్తారు. ఇది ఎముక కణాలను పునరుత్పత్తి చేస్తుంది. విరిగిన ఎముకలు మళ్లీ త్వరగా కుదించడానికి సహాయపడుతుంది. ఇందులో కాల్షియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకల కండరాలను బలపరుస్తుంది. 2. జీర్ణక్రియ: తిప్ప తీగ ఆకులను జీర్ణ సమస్యలకు ఆయుర్వేద వైద్యంలో విరివిగా ఉపయోగిస్తారు. ఇది అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. తిప్ప తీగ ఆకుల ముద్దను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. 3. బరువు తగ్గడం: బచ్చలి కూరను బరువు తగ్గించే ప్రక్రియలో కూడా ఉపయోగిస్తారు. ఈ మొక్కలో ఉండే కాంపౌండ్స్ కొవ్వును కరిగించి శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గిస్తాయి. ఇది శరీరంలో జీవక్రియను పెంచుతుంది. తద్వారా క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది సహాయపడుతుంది. 4. చక్కెర నియంత్రణ: తిప్పతీగ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. మధుమేహం ఉన్నవారికి ఇది ప్రధానంగా ఉపయోగపడుతుంది. ఈ మొక్కలోని రసాయనాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. అందువలన, ఇది మధుమేహం ప్రభావాన్ని తగ్గిస్తుంది. 5. కీళ్లనొప్పులు: తిప్ప తీగలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. కీళ్లనొప్పులు వంటి వ్యాధుల నివారణలో ఈ మొక్కను ఉపయోగించడం వల్ల శరీరంలోని కీళ్లలో మంట మరియు నొప్పులు తగ్గుతాయి. జాయింట్ సెన్సిటివిటీని తగ్గించడం ద్వారా జాయింట్ ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరుస్తుంది. 6. చర్మ సమస్యలు: తిప్ప తీగ ఆకులు చర్మ సమస్యలకు ఉపయోగపడతాయి. ఇందులోని క్రిమినా శక లక్షణాలు కోతలు, కాలిన గాయాలు, చర్మ ఇన్ఫెక్షన్ల వంటి చర్మ సమస్యలను నివారిస్తాయి. ఆకును రసాన్ని తీసుకుని చర్మానికి రాసుకుంటే చర్మంపై జిడ్డు, మొటిమలు తగ్గుతాయి.

## అందం కోసం విలువైన రహస్యం పటిక

పటిక అనేది బహుముఖ సహజ నివారణ. పటికను మీరు సాధారణంగా కొన్ని షాపుల్లో చూసే ఉంటారు. ఈ పటికలో క్రిమి సంహారక గుణాలు కలిగి ఉండడంతో, గాయాలైనప్పుడు రక్తం కారిపోకుండా పటిక కాపాడగలదు. ఇందులోని పొటాషియం, అల్యూమినియం, సల్ఫేట్ అనే రసాయన పదార్థాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరిస్తాయి. ఇది జుట్టును శుభ్రపరచడంలో, శరీరంపై ముడుతలకు చికిత్స చేయడంలో, చెమటను నియంత్రించడంలో, చిగుళ్ల రక్తస్రావం నుండి ఉపశమనం పొందడంలో ఇంకా మూత్ర ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి మరియు చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి, చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మంపై ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. పటిక నీటితో జుట్టు కడగడం వల్ల తలపై ఉన్న జుట్టులో ఉండే మురికి, పేలు వంటి తొలిగిపోతాయి. పటికను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం మీ జుట్టును కడగాలి. యూరిన్ ఇన్ఫెక్షన్ నుండి ఉపశమనం కలిగించేందుకు ప్రైవేట్ పార్ట్ లను శుభ్రం చేయడానికి పటిక నీరు ఉపయోగపడుతుంది.



పటిక పొడి శరీరంలో వాపు, నొప్పిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ప్రభావిత ప్రాంతంపై దీన్ని పూయడం మంచిది. పటిక నీటిని ముఖానికి పట్టించడం వల్ల ముడతలు తగ్గుతాయి. రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల చర్మం బిగుతుగా, కాంతివంతంగా మారుతుంది. పటిక చెమట వాసనను తగ్గించడంలో సహాయపడుతుంది. పటిక నీటితో స్నానం చేయడం వల్ల చెమట సమస్య తగ్గుతుంది. పటిక నీటితో పుక్కిలించడం చిగుళ్ల నుండి రక్తస్రావం నుండి ఉపశమనం కలిగిస్తుంది. నోటి దుర్వాసనను కూడా తగ్గిస్తుంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
మే | మంగళవారం | 26 | 2026


# ఐపీఎల్ లో రేపటి నుంచి ప్లేఆఫ్స్.. క్వాలిఫయర్-1లో ఆర్సీబీ, గుజరాత్ అమీతుమీ.. బలాబలాలు ఇవిగో!

**ఫైనల్‌లో నేరుగా చోటు కోసం ఆర్సీబీ, గుజరాత్ మధ్య క్వాలిఫయర్-1 పోరు**

**లీగ్ దశలో చెరో 18 పాయింట్లతో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు**

**ఆర్సీబీ బ్యాటింగ్ ఫామ్‌కు, గుజరాత్ బౌలింగ్ పటిష్టతకు అసలైన పరీక్ష**

**ధర్మశాల మైదానం ఛేజింగ్ జట్లకు అనుకూలమన్న రికార్డు**

**కోహ్లీ వర్సెస్ రబాడ, గిల్ వర్సెస్ హేజిల్‌వుడ్ పోరుపై సర్వత్రా ఆసక్తి**



ఐపీఎల్ 2026 సీజన్‌లో అసలైన సమరానికి తెరలేచింది. ధర్మశాలలోని హెచ్‌పీసీఏ స్టేడియం వేదికగా రేపు మంగళవారం జరగనున్న క్వాలిఫయర్-1లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ జట్లు తలపడనున్నాయి. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. ఓడిన జట్టుకు టైటిల్ పోరుకు చేరేందుకు మరో అవకాశం లభిస్తుంది.లీగ్ దశలో ఇరు జట్లూ 14 మ్యాచ్‌లలో 18 పాయింట్లు సాధించినా, మెరుగైన నెట్ రన్‌రేట్ కారణంగా ఆర్సీబీ పట్టికలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. టోర్నమెంట్ ఆసాంతం నిలకడైన ప్రదర్శన కనబరిచినందుకు ఈ ఘనత సాధించింది. కెప్టెన్ రజత్ పాటిదార్‌తో పాటు విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, వెంకటేశ్ అయ్యర్, టిమ్ డేవిడ్ వంటి కీలక బ్యాటర్లు అద్భుతమైన ఫామ్‌లో ఉండటం ఆర్సీబీకి అతిపెద్ద బలం. ఇక బౌలింగ్‌లో జాష్ హేజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్ కొత్త బంతితో రాణిస్తుండగా, కృనాల్ పాండ్యా పొదుపుగా బౌలింగ్ చేస్తూ ప్రత్యర్థులను కట్టడి చేస్తున్నాడు. ఈ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆర్సీబీ పూర్తి ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది.మరోవైపు, గుజరాత్ టైటాన్స్ ప్రయాణం ఇందుకు భిన్నం. లీగ్ దశ మధ్యలో సాధారణ జట్టుగా ఉన్న గుజరాత్, ఆ తర్వాత అనూహ్యంగా పుంజుకుని టోర్నీలోనే అత్యుత్తమ బౌలింగ్ దళంగా అవతరించింది. ముఖ్యంగా మహమ్మద్ సిరాజ్, కగిసో రబాడ, ప్రసిద్ధ్ కృష్ణ కొత్త బంతితో వికెట్లు పడగొడుతుండగా, మిడిల్ ఓవర్లలో రషీద్ ఖాన్, జాసన్ హోల్డర్ పరుగులను నియంత్రిస్తున్నారు. తమ చివరి లీగ్ మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్‌పై 89 పరుగుల భారీ తేడాతో గెలిచి, టైటిల్ రేసులో తాము ఎంత బలంగా ఉన్నామో గుజరాత్ నిరూపించింది. అయితే, ధర్మశాలలో గుజరాత్‌కు ఇదే తొలి ఐపీఎల్ మ్యాచ్ కావడం గమనార్హం. ఈ మ్యాచ్‌కు వేదికైన ధర్మశాల పిచ్ ఛేజింగ్ జట్లకు అనుకూలంగా ఉంది. ఈ సీజన్‌లో ఇక్కడ జరిగిన రెండు మ్యాచ్‌లలో ఛేజింగ్ జట్లే గెలిచాయి. పిచ్‌పై అదనపు బౌన్స్ లభించే అవకాశం ఉండటంతో కొన్ని వ్యక్తిగత పోరాటాలు ఆసక్తికరంగా మారనున్నాయి. ముఖ్యంగా, ఫామ్‌లో ఉన్న విరాట్ కోహ్లీకి.. అదనపు బౌన్స్‌తో బంతులు వేసే రబాడ, సిరాజ్‌ల మధ్య పోరు రసవత్తరంగా సాగనుంది. అదేవిధంగా, గుజరాత్ టాప్ ఆర్డర్ బ్యాటర్లు శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్‌లకు పవర్‌ప్లేలో జాష్ హేజిల్‌వుడ్ నుంచి గట్టి సవాల్ ఎదురుకానుంది. ఈ కీలక పోరులో ఎవరు పైచేయి సాధించి ఫైనల్ బెర్త్ ఖరారు చేసుకుంటారో వేచి చూడాలి.

# షమీ నుంచి ధోనీ వరకు, ఇప్పుడు హెడ్ కు.. ఆటగాళ్ల కుటుంబాలకు తప్పని వేధింపులు!

ఒకప్పుడు పెద్ద మనుషుల ఆటగా (జెంటిల్మన్ గేమ్) పేరు పొందిన క్రికెట్, సోషల్ మీడియా యుగంలో తన స్వరూపాన్ని మార్చుకుంటోంది. అభిమానం హద్దులు దాటి, ఆన్‌లైన్ మూక ఉన్మాదంగా పరిణమిస్తోంది. ఈ విష సంస్కృతికి ఎక్కువగా బలవుతోంది ఆటగాళ్లు కాదు, వారి కుటుంబసభ్యులే కావడం అత్యంత ఆందోళనకరమైన విషయం. గత దశాబ్ద కాలంలో మతపరమైన దూషణలు, రేప్ బెదిరింపులు, నిరంతర ట్రోలింగ్ వంటి ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. ఇవి ఆధునిక క్రికెట్ అభిమానంలో దాగి ఉన్న చీకటి కోణాన్ని ప్రపంచానికి చూపిస్తున్నాయి. ఆటగాళ్ల వెనుక కూడా ఓ కుటుంబం ఉంటుందనే నిజాన్ని గుర్తుంచుకోవాలని, వైరాన్ని మైదానానికే పరిమితం చేయాలని వారు పదేపదే విజ్ఞప్తి చేస్తున్నా ఫలితం కనిపించడం లేదు. క్రీడా స్ఫూర్తిని దెబ్బతీస్తున్న అలాంటి కొన్ని దారుణమైన ఘటనలను పరిశీలిద్దాం.

1. ట్రావిస్ హెడ్ భార్యపై వేధింపులు (2026)

ఇటీవల ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగిన మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్, విరాట్ కోహ్లీ మధ్య చోటుచేసుకున్న స్వల్ప వాగ్వాదం.. మైదానం దాటి పెను దుమారం రేపింది. ఈ ఘటన తర్వాత ట్రావిస్ హెడ్ భార్య జెస్సికా ఆన్‌లైన్‌లో తీవ్ర వేధింపులకు గురయ్యారు. మ్యాచ్ అనంతరం షేక్‌హ్యాండ్ ఇచ్చేందుకు హెడ్ ప్రయత్నించగా, కోహ్లీ స్పందించకుండా ముందుకు వెళ్ళిపోయారు. ఈ వీడియో వైరల్ కావడంతో, కొందరు జెస్సికాతో పాటు ఆమె కుటుంబసభ్యులు, స్నేహితులను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో దూషణలకు దిగారు. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్, టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా గెలిచినప్పుడు కూడా ఇలాంటి వేధింపులే ఎదుర్కొన్నామని జెస్సికా ఆవేదన వ్యక్తం చేశారు. “ఆటలో ఆవేశం సహజం. కానీ, ఆట వెనుక నిజమైన మనుషులు, వారి కుటుంబాలు ఉంటాయని గుర్తుంచుకోవాలి” అని ఆమె హితవు పలికారు.

2. మహ్మద్ షమీపై మతపరమైన దాడి (2021)

2021 టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ చేతిలో భారత్ 10 వికెట్ల తేడాతో ఓటమి పాలవ్వడం, భారత క్రికెటర్ మహ్మద్ షమీ పాలిట శాపంగా మారింది. ఆ మ్యాచ్‌లో షమీ ప్రదర్శన బాగోలేదంటూ మొదలైన విమర్శలు, అనూహ్యంగా మతపరమైన దాడికి దారితీశాయి. జట్టులో ఉన్న ఏకైక ముస్లిం ఆటగాడు కావడంతో, కొందరు ట్రోలర్లు అతన్ని “దేశద్రోహి”గా చిత్రీకరించి, ఉద్దేశపూర్వకంగానే ఓటమికి కారణమయ్యాడంటూ ఇస్లామోఫోబిక్ వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన అప్పటి కెప్టెన్ విరాట్ కోహ్లీ.. “మేం మైదానంలో ఆడుతున్నాం, సోషల్ మీడియాలో దాక్కున్న వెన్నెముక లేని వాళ్లలా కాదు. ఒకరి మతాన్ని అడ్డుపెట్టుకుని దాడి చేయడం మానవమాత్రుడు చేయగల అత్యంత నీచమైన పని” అని దుయ్యబట్టారు.

3. కోహ్లీ కుమార్తె వామికాకు రేప్ బెదిరింపులు (2021)

2021 టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు వైఫల్యం తర్వాత విరాట్ కోహ్లీ కెప్టెన్సీపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో ఆయన భార్య అనుష్క శర్మపై ఎప్పటిలాగే ట్రోలింగ్ జరిగింది. అయితే, ఈసారి కొందరు నీచులు అన్ని హద్దులు చెరిపేశారు. వారి పసికందు కుమార్తె వామికాకు రేప్ బెదిరింపులు ఇస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. ఇది భారత క్రీడా ప్రపంచంలోనే అత్యంత చీకటి అధ్యాయాలలో ఒకటిగా నిలిచిపోయింది. ఈ బెదిరింపులకు సంబంధించి ముంబై సైబర్ పోలీసులు హైదరాబాద్‌కు చెందిన 23 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను అరెస్టు చేశారు.

4. ధోనీ కుమార్తె జివాకు బెదిరింపులు (2020)


2020 ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ప్రదర్శన పేలవంగా ఉన్న సమయంలో, ఎంఎస్ ధోనీ కుటుంబం ఇలాంటి భయానక అనుభవాన్నే ఎదుర్కొంది. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సీఎస్కే ఓటమి తర్వాత, ధోనీ ఐదేళ్ల కుమార్తె జివాకు సోషల్ మీడియాలో రేప్ బెదిరింపులు వచ్చాయి. ధోనీ, అతని భార్య సాక్షి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాల్లో ఈ బెదిరింపులు కనిపించడంతో దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. పోలీసులు దర్యాప్తు చేసి, గుజరాత్‌లోని కచ్ జిల్లాకు చెందిన 16 ఏళ్ల విద్యార్థి ఈ బెదిరింపులకు పాల్పడినట్లు గుర్తించారు. పసిపిల్లలను లక్ష్యంగా చేసుకోవడం ఆన్‌లైన్ అభిమానంలో నీచమైన స్థాయికి నిదర్శనంగా మారింది.

5. డేవిడ్ వార్నర్ కుటుంబంపై దాడి (2018)

2018లో ఆస్ట్రేలియా క్రికెట్‌ను కుదిపేసిన “శాండ్‌పేపర్ గేట్” బాల్ ట్యాంపరింగ్ కుంభకోణం, డేవిడ్ వార్నర్ కుటుంబాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. ఈ వివాదంలో వార్నర్ ప్రధాన పాత్రధారి కావడంతో, అతని భార్య క్యాండిస్ వార్నర్ తీవ్రమైన ఆన్‌లైన్ వేధింపులు, వ్యక్తిగత దాడులను ఎదుర్కొన్నారు. ఆ సమయంలో తాను ఎదుర్కొన్న తీవ్రమైన మానసిక ఒత్తిడి కారణంగా తనకు గర్భస్రావం జరిగిందని ఆమె తర్వాత వెల్లడించారు. మ్యాచ్‌ల సమయంలో ప్రేక్షకులు క్యాండిస్ గతాన్ని కించపరిచేలా మాస్కులు ధరించడం, ఆమెను వ్యక్తిగతంగా దూషించడం వంటివి జరిగాయి. ఈ ఘటనలు క్రీడా వివాదాలు ఎంతలా వ్యక్తిగత వేధింపులకు దారితీస్తాయో తెలియజేశాయి.



# రికార్డులు బద్దలుకొట్టినా.. ఆటోలోనే ప్రయాణం.. భారత పోల్ వాల్టర్ల దుస్థితిపై దుమారం




**ఫెడరేషన్ కప్‌లో పోల్ వాల్ట్‌లో కొత్త జాతీయ రికార్డ్**

**5.45 మీటర్ల ఎత్తు క్లియర్ చేసిన దేవ్, కుల్దీప్**

**ఆటోలో పోల్స్‌తో ప్రయాణిస్తూ కనిపించిన అథ్లెట్లు**

**వీడియో వైరల్.. క్రీడాభిమానుల నుంచి తీవ్ర విమర్శలు**

**కామన్వెల్త్ గేమ్స్‌కు అర్హత సాధించిన ఇద్దరు క్రీడాకారులు**

ఫెడరేషన్ కప్ 2026లో భారత పోల్ వాల్ట్ అథ్లెట్లు దేవ్ కుమార్ మీనా, కుల్దీప్ కుమార్ కొత్త చరిత్ర సృష్టించారు. జాతీయ రికార్డును బద్దలుకొట్టి సత్తా చాటారు. అయితే, ఒకవైపు వారి ప్రతిభకు ప్రశంసలు దక్కుతుండగా, మరోవైపు వారు తమ క్రీడా పరికరాలను ఓ చిన్న ఈ-రిక్షాలో ఇబ్బంది పడుతూ తీసుకెళుతున్న వీడియో వైరల్ కావడంతో తీవ్ర దుమారం రేగింది.సోమవారం రాంచీలో జరిగిన పురుషుల పోల్ వాల్ట్ ఫైనల్‌లో మధ్యప్రదేశ్‌కు చెందిన ఈ ఇద్దరు అథ్లెట్లు అద్భుత ప్రదర్శన చేశారు. తొలుత కుల్దీప్ పేరిట ఉన్న 5.41 మీటర్ల రికార్డును దేవ్ 5.42 మీటర్లతో బద్దలుకొట్టాడు. వెంటనే పుంజుకున్న కుల్దీప్ 5.45 మీటర్లు క్లియర్ చేసి తిరిగి రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే, దేవ్ కూడా అదే 5.45 మీటర్ల మార్కును అందుకోవడంతో ‘కౌంట్‌బ్యాక్’ పద్ధతిలో అతనికి స్వర్ణం, కుల్దీప్‌కు రజతం లభించాయి. ఈ ప్రదర్శనతో ఇద్దరూ 2026 కామన్వెల్త్ గేమ్స్‌కు (అర్హత మార్కు 5.25 మీటర్లు) సులభంగా అర్హత సాధించారు. ఈ ఘనత సాధించిన కొన్ని గంటలకే, ఈ ఇద్దరు అథ్లెట్లు తమ 5 మీటర్ల పొడవైన, సున్నితమైన ఫైబర్‌గ్లాస్ పోల్స్‌ను ఓ చిన్న ఈ-రిక్షా వెనుక భాగంలో పెట్టుకుని వీధుల్లో ప్రయాణిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. జాతీయ రికార్డు సృష్టించిన క్రీడాకారులకు కనీస రవాణా సౌకర్యం కల్పించకపోవడంపై క్రీడాభిమానులు, నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్రికెట్ కాకుండా ఇతర క్రీడల్లో అథ్లెట్లకు అందుతున్న మద్దతు ఎంత దయనీయంగా ఉందో ఈ సంఘటన అద్దం పడుతోందని విమర్శలు వెల్లువెత్తాయి.వీరికి ఇలాంటి ఇబ్బందులు ఎదురవ్వడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది ఆరంభంలోనే, తమ పోల్స్ కారణంగా పన్వేల్ స్టేషన్‌లో ఓ టీటీఈ వీరిని రైలు నుంచి దింపేయడంతో గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చిందని గతంలో వార్తలు వచ్చాయి. మైదానంలో అద్భుతాలు సృష్టిస్తున్నా, క్షేత్రస్థాయిలో కనీస సౌకర్యాలు, సరైన మౌలిక వసతులు లేకపోవడం భారత అథ్లెటిక్స్ దుస్థితికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## కేఎల్ రాహుల్ అద్భుతమైన ఆటగాడు.. ఐపీఎల్ ట్రోఫీకి అతడు అర్హుడు: అంబటి రాయుడు!

ఢిల్లీ క్యాపిటల్స్ వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌పై భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసల వర్షం కురిపించాడు. ఐపీఎల్‌లో రాహుల్ ఏ జట్టుకు ఆడినా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడని కొనియాడాడు. ఈ సీజన్‌లో అద్భుతంగా రాణించిన రాహుల్.. ఐపీఎల్ ట్రోఫీ గెలవడానికి పూర్తి అర్హుడని అభిప్రాయపడ్డాడు.ఢిల్లీ టీమ్‌లో అదరగొట్టాడు ఐపీఎల్ 2026 సీజన్‌లో కేఎల్ రాహుల్ బ్యాట్‌తో దుమ్మురేపాడు. ఈ సీజన్‌లో ఆడిన 14 మ్యాచ్‌ల్లో 174.41 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 593 పరుగులు చేశాడు. ఇందులో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో కేవలం 30 బంతుల్లోనే 60 పరుగులు చేసి జట్టుకు అండగా నిలిచాడు. అయితే రాహుల్ ఇంత బాగా రాణించినా, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు పాయింట్ల పట్టికలో ఆరో స్థానంతోనే సరిపెట్టుకుంది. సునీల్ నరైన్‌ను చితక్కొట్టాడు కోల్‌కతా స్పిన్నర్ సునీల్ నరైన్ బౌలింగ్‌ను ఈ సీజన్‌లో రాహుల్ ఎదుర్కొన్నంత ధైర్యంగా ఎవరూ ఎదుర్కోలేదని రాయుడు అన్నాడు. నరైన్ బౌలింగ్‌లో రాహుల్ కొట్టిన స్ట్రెయిట్ షాట్లు ఈ సీజన్‌లోనే అత్యుత్తమమైనవని చెప్పాడు. ఐపీఎల్‌లో హేజిల్‌వుడ్, నరైన్ లాంటి పెద్ద పెద్ద బౌలర్లను టార్గెట్ చేయడం రాహుల్‌కు అలవాటని, ఢిల్లీ మేనేజ్‌మెంట్ అతడికి ఒక విన్నింగ్ టీమ్‌ను అందించి ట్రోఫీ గెలిపించాలని కోరాడు.మిడిల్ ఓవర్లలో విధ్వంసంముంబై ఇండియన్స్ మాజీ హెడ్ కోచ్ మార్క్ బౌచర్ కూడా రాహుల్ బ్యాటింగ్‌ను మెచ్చుకున్నాడు. కోల్‌కతా స్పిన్ ద్వయం నరైన్, వరుణ్ చక్రవర్తిలను మిడిల్ ఓవర్లలో రాహుల్ సమర్థంగా ఎదుర్కొని ఢిల్లీకి మంచి ఊపునిచ్చాడన్నాడు. పవర్‌ప్లే తర్వాత మిగతా జట్లను వణికించిన కోల్‌కతా స్పిన్నర్లపై రాహుల్ ఎదురుదాడికి దిగి వారి ప్రభావాన్ని తగ్గించాడని విశ్లేషించాడు.ఢిల్లీ జట్టుపై రాయుడు అసంతృప్తిఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ప్లేఆఫ్స్‌కు చేరకపోవడంపై రాయుడు అసంతృప్తి వ్యక్తం చేశాడు. మిచెల్ స్టార్క్, లుంగి ఎంగిడి, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ లాంటి అనుభవజ్ఞులైన బౌలర్లు, డేవిడ్ మిల్లర్, కేఎల్ రాహుల్ లాంటి మ్యాచ్ విన్నర్లు ఉన్న ఢిల్లీ జట్టు టాప్-2లో ఉండాల్సిందని అభిప్రాయపడ్డాడు. టీమ్‌లో మంచి ఆటగాళ్లు ఉన్నా సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే వెనుకబడిపోతోందని ఇప్పటికైనా లోపాలను సరిదిద్దుకోవాలని సూచించాడు.



మన దునియా
RNI Number TTI TTI /2023/85680
మన అక్షరం - మన ప్రపంచం

## అభిమానులు గర్వపడే సినిమా ఇది: 'మా ఇంటి బంగారం' ఈవెంట్‌లో సమంత



స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటిస్తూ, నిర్మాతగానూ వ్యవహరిస్తున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. ప్రముఖ దర్శకురాలు నందినీ రెడ్డి తెరకెక్కించిన ఈ సినిమాను జూన్ 19న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం చిత్ర బృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమంత మాట్లాడుతూ, ఈ సినిమా అభిమానులు గర్వపడేలా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సమంత మాట్లాడుతూ.. "'మా ఇంటి బంగారం' ట్రైలర్ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. మా కోసం వచ్చిన అభిమానులందరికీ ధన్యవాదాలు. దర్శకురాలు నందినీ రెడ్డి, నిర్మాత రాజ్ నిడిమోరు ప్రతీ విషయంలో చాలా పర్ఫెక్ట్‌గా ఉంటారు. వారితో నాకు ఇప్పటివరకు ఎలాంటి భేదాభిప్రాయాలు రాలేదు. ఈ సినిమాలో యాక్షన్, డ్రామా, కామెడీతో పాటు అన్ని రకాల భావోద్వేగాలు ఉంటాయి. ఇది ఒక కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అలరిస్తుంది. జూన్ 19న అందరూ సినిమా చూసి ఆనందించండి" అని అన్నారు.దర్శకురాలు నందినీ రెడ్డి మాట్లాడుతూ.. "సమంత నటిగా ఎంతో ఎదిగారు. ఒకప్పటి సమంతకు, ఇప్పటి సమంతకు చాలా తేడా ఉంది. ఆమె నటన ఇప్పుడు నెక్స్ట్ లెవెల్‌లో ఉంది. యాక్షన్, కామెడీ, ఎమోషన్.. ఇలా ప్రతీ సన్నివేశంలో అదరగొట్టేశారు. నేను కూడా ఒక అభిమానిలాగే మానిటర్ ముందు కూర్చుని ఆమె నటనను ఆస్వాదించాను. ఈ సినిమా కచ్చితంగా బ్లాస్ట్ అవుతుంది. అందరినీ ఆకట్టుకుంటుంది" అని తెలిపారు.ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై సమంతతో పాటు రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు ఈ చిత్రాన్ని నిర్మించారు. నిర్మాత రాజ్ నిడిమోరు మాట్లాడుతూ.. "'మా ఇంటి బంగారం' అనే పేరులో ప్రేమ, ఆప్యాయత కనిపిస్తాయి. కానీ దాని వెనుక ఒక డార్క్ సైడ్, పొసెసివ్‌నెస్ కూడా ఉంది. సమంత, నందినీ రెడ్డి మధ్య ఉన్న బాండింగ్ వల్లే ఈ ప్రాజెక్ట్ సాధ్యమైంది" అని వివరించారు. మరో నిర్మాత హిమాంక్ దువ్వూరు మాట్లాడుతూ, నటిగా, నిర్మాతగా సమంత వందకు వంద మార్కులు సంపాదించుకున్నారని ప్రశంసించారు.ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించిన శ్రీముఖి మాట్లాడుతూ.. "సమంత హీరోయిన్ అనగానే కథ వినకుండానే ఓకే చెప్పాను. ఆమె నిజంగానే బంగారం. ఈ చిత్రంలో ఆమె నవ్విస్తారు, ఏడిపిస్తారు, ఫైట్స్ కూడా చేస్తారు" అని అన్నారు. నటుడు శ్రీనివాస్ గవిరెడ్డి మాట్లాడుతూ.. "జూన్ 19న థియేటర్లలో ప్రేక్షకులు గన్ పవర్, గాజుల పవర్ రెండూ చూస్తారు" అని వ్యాఖ్యానించారు.ఈ చిత్రంలో దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి, ఆనంద్, లక్ష్మీ, మంజూష తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందించగా, ఓం ప్రకాష్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు.

## 'ఆమె మీకు నచ్చాల్సిన అవసరం లేదు'.. ఐశ్వర్య రాయ్‌కు మద్దతుగా కంగనా ఘాటు వ్యాఖ్యలు!

తనదైన ఫైర్‌బ్రాండ్ మాటలతో నిత్యం వార్తల్లో ఉండే బాలీవుడ్ నటి కంగనా రనౌత్, తాజాగా నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్‌కు మద్దతుగా నిలిచారు. ప్రతిష్ఠాత్మక క్యాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య ధరించిన డ్రెస్సింగ్‌పై సోషల్ మీడియాలో వచ్చిన విమర్శలు, బాడీ షేమింగ్ ట్రోల్స్‌పై ఆమె తీవ్రంగా స్పందించారు. ఐశ్వర్య రాయ్ క్యాన్స్ లుక్‌కు సంబంధించిన ఫొటోను షేర్ చేస్తూ, ట్రోల్స్‌కు ఘాటుగా బదులిచ్చారు.


ఐశ్వర్య అద్భుతమన్న ఫైర్‌బ్రాండ్

"ఫ్యాషన్, స్టైల్ అనేవి వ్యక్తిగతం. జీవితం పట్ల, మన వైఖరి పట్ల మనకున్న అభిప్రాయాన్ని అవి ప్రతిబింబిస్తాయి. ఏ మహిళ ఎవరికీ ఏమీ రుణపడి ఉండదు. ఐశ్వర్య అద్భుతంగా ఉన్నారు. ఆమెను మరోలా చూడాలనుకునే వారు, ముందు మీ సంగతి మీరు చూసుకోండి. ఆమె మిమ్మల్ని మెప్పించడానికి ఇక్కడికి రాలేదు. ఆమె చాలా గొప్పగా ఉన్నారు. రెడ్ కార్పెట్‌పై వయసు పైబడిన మహిళలను చూడటం మీకు అలవాటు లేకపోతే, ఇప్పటినుంచైనా అలవాటు చేసుకోండి" అంటూ కంగనా తన పోస్టులో పేర్కొన్నారు.

అసలేం జరిగిందంటే..!



క్యాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఐశ్వర్య రాయ్ చాలా ఏళ్లుగా హాజరవుతున్నారు. ఈ ఏడాది కూడా ఆమె తన ప్రత్యేకమైన డ్రెస్సింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రముఖ డిజైనర్ అమిత్ అగర్వాల్ రూపొందించిన శిల్పకళను తలపించే నీలం రంగు గౌన్‌తో ఆమె రెడ్ కార్పెట్‌పై అడుగుపెట్టారు. ఆమె ప్రయోగాత్మక శైలిని, నిలబడిన తీరును చాలామంది ప్రశంసించారు. అయితే, అదే సమయంలో కొంతమంది నెటిజన్లు ఆమెను బాడీ షేమింగ్ చేస్తూ 'ఫ్యాట్ ఆంటీ' అంటూ సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్ చేశారు. ఈ నేపథ్యంలోనే కంగనా ఆమెకు మద్దతుగా నిలిచారు.'లుమినారా' అని పిలిచే ఈ గౌన్‌ను కాంతి, కదలిక, పరివర్తన అనే భావనలతో రూపొందించినట్లు డిజైనర్ అమిత్ అగర్వాల్ తెలిపారు. దశాబ్దాలుగా ప్రపంచ వేదికపై ఐశ్వర్య ప్రదర్శిస్తున్న తేజస్సును గౌరవిస్తూ దీనిని తయారు చేశామన్నారు. ఈ ఫెస్టివల్‌లోనే ఐశ్వర్య పింక్ గౌన్, వైట్ ప్యాంట్ సూట్‌లో కూడా కనిపించారు. ఈ వేడుకలకు ఆమె తన కుమార్తె ఆరాధ్యతో కలిసి హాజరయ్యారు.



## నా శరీరంలో మార్పులు చూసి.. ప్లాస్టిక్ సర్జరీ అనుకున్నారు: అవికా గోర్

**అవికా ప్లాస్టిక్ సర్జరీలు, కాస్మోటిక్ ట్రీట్‌మెంట్లు చేయించుకుందని ప్రచారం**

**మొటిమలు తగ్గించుకోవడానికి చిన్న ట్రీట్‌మెంట్ చేయించుకున్నానన్న అవికా**

**అమ్మాయిలు పెరిగే కొద్దీ శరీరంలో మార్పులు సహజంగా వస్తాయని వ్యాఖ్య**

ఇటీవలే 'అగ్లీ స్టోరీ' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కథానాయిక అవికా గోర్ ప్లాస్టిక్ సర్జరీలు, కాస్మోటిక్ ట్రీట్‌మెంట్లు చేయించుకుందంటూ సోషల్ మీడియాలో గాసిప్స్ వినిపిస్తున్నాయి. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఈ రూమర్లపై ఆమె స్పందిస్తూ ఫుల్ క్లారిటీ ఇచ్చింది.తమపై వస్తున్న సర్జరీ వదంతులను అవికా పూర్తిగా తోసిపుచ్చింది. "నేను ముఖంపై ఒక చిన్న ట్రీట్‌మెంట్ తీసుకున్న మాట వాస్తవమే. కానీ, అది అందం కోసం చేయించుకున్న సర్జరీ కాదు.. కేవలం నా ముఖంపై ఉన్న పింపుల్స్ (మొటిమలు) తగ్గించుకోవడానికి మాత్రమే. దురదృష్టవశాత్తూ అది కూడా సరిగా పనిచేయలేదు" అని వెల్లడించింది. నటిగా స్క్రీన్‌పై ప్రెజెంటబుల్‌గా కనిపించడం ముఖ్యం కాబట్టి, అవసరాన్ని బట్టి అప్పుడప్పుడు పార్లర్‌కు వెళ్లి బ్లడ్ సెల్స్ క్లీనింగ్, బైఫిషియల్ లాంటి సాధారణ ఫేషియల్స్ చేయించుకునేదాన్ని తప్ప ఎలాంటి కాస్మోటిక్ సర్జరీలు చేయించుకోలేదని స్పష్టం చేసింది. "నాకు 7 ఏళ్ల వయసున్నప్పటి నుండే మేకప్ వేసుకోవడం అలవాటైంది. నా చర్మాన్ని కాపాడుకోవడానికి సన్‌స్క్రీన్ ఎక్కువగా వాడతాను. అసలు ఒక చిన్న టాటూ వేయించుకోవాలన్నా, కనీసం హెయిర్ కట్ చేయించుకోవాలన్నా మా అమ్మ పర్మిషన్ కావాలి.. అలాంటిది అంత పెద్ద సర్జరీలు నేను ఎలా చేయించుకోగలను?" అని అవికా ఎదురు ప్రశ్నించింది.శరీరంలో వచ్చిన మార్పులు, ఫిట్‌నెస్ గురించి మాట్లాడుతూ.. "నా శరీరతత్వం ఏంటంటే.. చాలా త్వరగా బరువు పెరుగుతాను. అంతే వేగంగా బరువు తగ్గుతాను. వయసు పెరిగే కొద్దీ అమ్మాయిల శరీరంలో సహజంగానే మార్పులు వస్తాయి. కానీ, నన్ను చిన్నప్పటి నుండి చూస్తున్న జనాలు ఆ మార్పులను గమనించి ప్లాస్టిక్ సర్జరీ అనుకుని పొరబడ్డారు" అని చెప్పింది. ఇండస్ట్రీలో సమంత, రష్మిక మందన్నా, పూజా హెగ్డే వంటి స్టార్ హీరోయిన్లు తమ బాడీని ఎంత పర్‌ఫెక్ట్‌గా మెయింటైన్ చేస్తారో చూసి తాను ఎంతో ఇన్‌స్పైర్ అయ్యానని, వారిలాగే తాను కూడా జిమ్‌లో కఠినమైన వర్కవుట్స్ చేస్తూ సహజంగానే బరువు తగ్గానని అవికా గోర్ క్లారిటీ ఇచ్చింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com